వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 13, జనవరి 2024 16 పేజీలు


# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిబ్బందికి కేటాయించబోయే విధులను నిర్వర్తించుటకు అధికారులు అవగాహన పొందాలన్నారు. ఎన్నికలను నిర్వహించే పోలింగ్ సిబ్బంది,

16లో..

# కొండా... స్కెచ్




వివరాలు 2 లో..

- నగర ఎమ్మెల్యేల త్రిముఖ వ్యూహం
- ఓరుగల్లు కార్పొరేషన్ చేజిక్కేనా...?
- పార్లమెంట్ ఎన్నికల వేల రాలుతున్న గులాబి రేకులు
- బిఆర్ఎస్ కార్పొరేటర్ల చూపు హస్తం వైపు
- మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసం దిశగా అడుగులు
- వర్ధన్నపేట, పరకాల, నర్సంపేటలో సైతం...?

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వైళ ఓరుగల్లు గులాభిలో అసమ్మతి జ్వాలలు రగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన హస్తం పార్టీకి బిఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. 2014 నుండి నేటి వరకు రెండు పర్యాయాలు చారిత్రాత్మకమైన ఓరుగల్లు కార్పొరేషన్‌పై గులాభి జెండా ఎగిరిన విషయం విధీతమే. కాగా రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఒక్కొక్కరు బిఆర్ఎస్‌ను వీడి హస్తం వైపు చూస్తున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు నగరం కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి

16లో..

వివరాలు 2 లో..



# మల్లన్న జాతరకు పోయెద్దామా...

- ముస్తాబైన ఐనవోలు దేవస్థానం
- నేడు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం
- రేపు భోగి..15న సంక్రాంతి రోజున ప్రధాన జాతర
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం
- నిఘా నేత్రాల నీడలో మల్లన్న జాతర
- భారీ బందోబస్తు నిర్వహించనున్న పోలీసులు

*ఐనవోలు, ప్రభాతవార్త*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండో పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీమల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. జాతరను పురస్కరించుకుని మల్లన్న సన్నిధికి తరలి రావాలని భక్తులు ఎదురు చూస్తున్నారు. ప్రతి ఏటా మకర సంక్రాంతికి ముందు ఉత్సవాలు ప్రారంభమై ఉగాధి వరకు అత్యంత వైభవంగా కొనసాగుతుండటం ఈ ఆలయ విశిష్టత. నేడు ధ్వజారోహన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం కాగా 14న భోగి పర్వదినం,15న మకర సంక్రాంతి ఈ మూడు రోజుల్లో వివిధ జిల్లాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని

# గ్రామాలభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో.... పనిచేయాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రణాళికా ప్రకారం గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ జీపీడీపీ/బీపీడీపీ/డీపీడీపీ-2024-25 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివ లింగయ్య మాట్లాడుతూ ప్రణాళికా ప్రకారం



16 పేజీలో...

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

మెడికల్ కళాశాల పనులు వేగ వంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలో మెడికల్ కళాశాల మ్యాపును పరిశీలించారు.

# మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా చేపట్టాలి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 510కోట్లతో 30ఏకరాలలో చేపట్టిన మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా ఉండాలన్నారు. మెడికల్ కళాశాలతో పాటుగా బాలుర, బాలికల వసతిగృహాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చేపట్టబోయే వాకింగ్ ట్రాక్, గార్డెన్ వంటి నిర్మాణ పనులను ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణతో కలసి పరిశీలించారు. జిల్లా అటవీశాఖ అధికారి సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. పనులలో జాప్యం తగదని వెగవంతంగా ఉండాలన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొల్పుదాం

16 పేజీ

- పర్యావరణాన్ని కాపాడుకుందాం
- నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి
- ప్రజలకు సంక్రాంతి శుభాకంక్షలు
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అలాగే భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించడం మన అందరి బాధ్యత అని అటవీ పర్యారణ, దేవాదాయ

# మల్లన్న జాతరకు పోయెద్దామా..!

**మొదటి పేజి తరువాయి :**

మొక్కులు చెల్లించు కుంటారు. భక్తుల సౌకర్యార్థంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లులో నిమగ్నమయ్యారు. కాగా ఆలయ ఆవరణంలో దాతల సహకారంతో నిర్మించిన మల్లన్న సదన్ 14 రూమ్‌లు, విశాలమైన రేకుల షేడ్డు, అన్నదాన సత్రం, కుడా నిధులతో నిర్మించిన శాశ్వత మరుగుదొడ్లుఅం దుబాటులోకి రాను న్నాయి. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా 123 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులు ఆలయ పరిస రాలను తమ ఆధీనంలోకి తీసుకొని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్య వేక్షించ నున్నారు.





**సర్వాంగ సుందరంగా మల్లన్న క్షేత్రం..**

ఆలయాన్ని విద్యుత్ కాంతులతో సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం కోసం చలువ పందిళ్ల వేయడంతో పాటు మేడారం జాతర ఉన్నందున భక్తుల రద్దీ పెరిగే అవకాశం దృష్ట్యా మునుపటి కంటే భారీగా క్యూలైన్లు, భక్తుల తాకిడిని తట్టుకునే విధంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. తాగునీటి వసతి, స్నానాల కోసం ట్యాప్స్, రెండు చోట్ల సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేశారు. మహిళలు దుస్తువులు మార్చుకునేందుకు స్నానాల ఘట్టాల వద్ద ప్రత్యేక రేకుల షేడ్లను ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉన్న 3బోర్లతో నీటిని నిల్వ చేసి ట్యాప్స్ ద్వారా వదులుతున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 10వాటర్ ట్యాంకర్లతో నీటి సరఫరా చేయనున్నారు.

**వైద్య సేవలు..**

డిఎంఅండ్‌హెచ్‌వో ఆధ్వర్యంలో ఆరుగురు డాక్టర్లు, వైద్య సిబ్బంది మూడు షిఫ్టుల వారిగా నిరంతరం అందుబాటులో ఉండి 24 గంటల వైద్య సేవలు అందించనున్నారు. రెండు 108 వాహ నాలు అందుబాటులో ఉండనున్నాయి.

**విద్యుత్ సరఫరా..**

ఆలయ ఆవరణంలో మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా జాతరలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా సబ్‌స్టేషన్ నుండి ప్రత్యేక 200కేవీ ఫీడర్‌ను ఏర్పాటు చేశారు.

**పారిశుద్ధ్య నిర్వహణ..**

పారిశుద్ధ్య నిర్వహణకు 450మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 150మంది, పంచాయితీరాజ్‌శాఖ గ్రామ పంచాయితీల నుండి 200మంది, ఆలయం నుండి 100మందిని ఏర్పాటు చేశారు. చెత్తను బయట పడేయకుండా పలు చోట్ల కుండీలను ఏర్పాటు చేశారు. చెత్త సేకరణకు వివిధ గ్రామాల నుండి 10 ట్రాక్టర్లను వినియోగించనున్నారు.

**పోలీస్ సేవలు..**

పోలీసులు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా బందోబస్తును పర్యవేక్షించనున్నారు. జాతర పార్కింగ్ స్థలాలను ఖరారు చేసి రూట్ మ్యాప్ విడుదల చేశారు. ప్రధాన రోడ్లపై చెక్ పోస్టులను సిద్ధం చేశారు. 123 సీసీ కెమెరాలు, నిఘా బృందాలు, షీటీంలు పని చేయ నున్నాయి. మామునూర్ ఏసీపీ చిర్ర సతీష్‌బాబు, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై గైకడి అనిల్‌కుమార్‌ల నేతృత్వం లో సుమారు 500మంది పోలీసులు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఐనవోలుకు చేరుకొని విధుల్లో చేరారు.

**ఆర్టీసీ బస్సులు..**

హన్మకొండతో పాటు మరిన్ని డిపోల నుండి ప్రత్యేక బస్సుల ద్వారా జాతరకు భక్తులను చేర్చనున్నారు. వరంగల్ నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు ఐనవోలుకు బయలు



దేరనుంది. కాజీపేట నుండి బస్సులను ఏర్పాటు చేశారు. ఐనవోలు, కొమురవెల్లి, వేములవాడకు భక్తులు వేళ్లే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.

**ఉద్యోగులు విధులు..**

జాతరలో మూడు రోజుల పాటు ఆర్డీవో రమేష్, తహాశీల్దార్ విక్రమ్‌కుమార్, ఎంపీడీవో వెంకట రమణల నేతృత్వంలో ఆర్‌ఐలు, వీఆర్‌ఏలు, పంచాయితీ కార్యదర్శిలు, సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. అన్ని సదుపాయాలు కల్పించాం... ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావుజాతరలో భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. చలువ పందిళ్లతో పాటు ఈ ఏడాది మేడారం జాతర దృష్ట్యా భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున గతంకు మించి క్యూలైన్లను ఏర్పాటు చేశాం. వీఐపీలను దక్షణం వైపు దర్శనం చేయిస్తాం ప్రధానంగా నీరు, పారిశుద్ధ్యం, విద్యుత్‌పై దృష్టి పెట్టి ఎలాంటి కొరత లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తాం.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

ఐనవోలు, ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామాజిక కార్యకర్త రాజారపు రాజ్‌కుమార్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని మన సనాతన ధర్మాన్ని మన సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అమరావాది రవి, గౌడ సంఘం నాయకులుబొల్లెపల్లి రఘు, గడ్డం మురళి, శాలివాహన సంఘం యూత్ అధ్యక్షుడు ఆవునూరి నాగరాజ్, నరికే రాజేష్, ఆరే అశోక్, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు అవునూరి అనిల్, అవునూరి శంకర్, కృష్ణం రాజు, అమరావాది శ్రీకాంత్, కాత మధుకర్, అడెపు నరేష్, ఆకారపు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంతంగులు ఎగురేసేటపుడు జాగ్రత్తలు పాటించాలి

### నడికూడ ఏఈ విశ్వప్రసాద్

నడికూడ. ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా పంతంగులు ఎగిరేసేటపుడు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ శాఖ నడికూడ ఏఈ విశ్వప్రసాద్ కోరారు. ముఖ్యంగా చిన్నారులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు, సెల్‌ఫోన్ టవర్లు ఉన్నచోట పతంగులు ఎగురవేయకూడదు, విద్యుత్ తీగల మీద, చెట్లపై స్థంబాలపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయకూడదు. అలాగే ఇంటి దాబాలపై విద్యుత్ లైన్‌లు ఉన్న దగ్గర ఎట్టి పరిస్తిల్లో పంతంగులు ఎగురవేయవద్దని ఆరు బయట కాలి ప్రదేశాలలో మాత్రమే పంతంగులు ఎగురవేయాలన్నారు. చిన్న పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యుత్‌కు సంబందించి ఎలాంటి ప్రమాదం జరిగినా విద్యుత్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పండగను ఆనందంగా జరుపుకోవాలని నడికూడ ఏఈ విశ్వప్రసాద్ కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు

నడికూడ, ప్రభాతవార్త: నడికూడ మండల కేంద్రంలోని ఏండిగ శ్రీనివాస్ కుమర్తె సిరి నూతన వస్త్ర ఫలపుష్పాలంకణ కార్యక్రమానికి నడికూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ నాయకులు హాజరయి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు ఏండిగ రాజేశ్వర్‌రావు, జీల కుమారస్వామి వీరితో పాటు ఆరెకుల సంఘం నడికూడ మండల అద్యక్షుడు లోకటి నగేష్, వాంకె రాజు పాల్గొన్నారు.

# కొండా స్కెచ్

**మొదటి పేజి తరువాయి :**

ఎగిరిన విషయం విధీతమే. కాగా రోజు రోజుకు మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఒక్కొక్కరు బిఆర్‌ఎస్‌ను వీడి హస్తం వైపు చూస్తున్నారు. ముఖ్యంగా ఓరుగల్లు నగరం కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులతో పాటు ఓరుగల్లు నగర ట్రైసిటీ ముగ్గురు ఎమ్మెల్యేలు త్రిముఖ వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఓరుగల్లు నగర కార్పొరేషన్ పరిధిలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలే కాకుండా నగర విలీన గ్రామాలైన వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గ పరిధిలోని కొన్ని డివిజన్లు నగర కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందే నగర తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలపై గుర్రుమీద ఉన్న గులాభి కార్పొరేటర్లు నగర మేయర్ గుండు సుధారాణిపై అలుకబూనిన నగర కార్పొరేటర్లు హస్తం పార్టీలోకి చేరడానికి సిద్ధం అవ్వగా బిఆర్‌ఎస్ అదిష్టానం బుజ్జగించడంతో ఎన్నికల ముందు హస్తం పార్టీలోకి పోవాల్సిన కార్పొరేటర్లు తాత్కాళికంగా ఆగారు. కాగా తెలంగాణలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ వైపు కార్పొరేటర్లను హస్తం పార్టీలోకి తీసుకోవడానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిలు, ముగ్గురు ఎమ్మెల్యేలు త్రిముఖ వ్యూహంతో పావులు కదుపుతుండగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండాసురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, ఎలాగైనా ఓరుగల్లు కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని వ్యూహరచన చేస్తున్నట్లుగా తెలుస్తోంది. వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 66 డివిజన్లు ఉండగా అందులో గత కార్పొరేషన్ ఎన్నికల్లో నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేవలం నాలుగు కార్పొరేషన్లకే పరిమితమైంది. 9 బిజెపి పార్టీ గెలుచుకోగా, 48 కార్పొరేట్ స్థానాలను గులాభి పార్టీ గెలుచుకుంది. మిగతావి స్వతంత్రులు గెలుపొందారు. కాగా రాభోయే మే నెల వరకు మేయర్ సీటుకు ఎలాంటి డోకా లేదు కాని మూడు నెలల ముందు నుంచే కార్పొరేటర్లంతా మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాసానికి అడుగులు వేస్తుండటంతో ఇటీవలనే పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు కార్పొరేటర్లు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో నాలుగురే కార్పొరేటర్లు కలిగి ఉన్న హస్తంపార్టీకి కార్పొరేటర్ల సంఖ్య పదికి చేరడంతో ఇందులో నలుగురు ఎమ్మెల్యేలకు ఓటు హక్కు ఉండటంతో ఈ సంఖ్య 14కు చేరింది. కాగా నగర మేయర్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి 34 మంది కార్పొరేటర్లు అవసరం కానుంది. కాగా తూర్పు నియోజకవర్గం నుండి మరో 13మంది కార్పొరేటర్లు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి కొండా దంపతుల అనుమతి కోసం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలనే కొంత మంది కార్పొరేటర్లు మంత్రి కొండా సురేఖను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును కలిసి పార్టీలో చేరుతామని మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. కాగా పార్లమెంట్ ఎన్నికల వరకు వేచి చూసే దోరణిలో కొండా దంపతులు ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో ముంచుకొస్తున్న పార్లమెంట్ ఎన్నికల వేళ ఓరుగల్లు గులాభి పార్టీకి బిగ్‌షాక్ తగలనుందనే ఊహాగానాలు వినపడుతున్నాయి.



**మేయర్ గుండు సుధారాణి సైతం హస్తం వైపు అడుగులు....**

తనపై రాభోయే మే నెలలో సొంత పార్టీ బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు అవిశ్వాసం పెడుతారేమోనన్న అభద్రత భావం ఓ వైపు. నగరంలోని చాలా మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో తానే గులాభిని వీడి హస్తం పార్టీలో చేరడానికి అడుగులు వేస్తే ఎలా ఉంటుందో అని వ్యూహ రచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా మేయర్ గుండు సుధారాణిని పార్టీలోనికి రానివ్వవద్దని మెజార్టీ కార్పొరేటర్లు, ట్రైసిటీ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా కొండా దంపతులు అడ్డుతగులుతున్నట్లు తెలుస్తోంది. కాగా ఎలాగైనా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవాలనే పట్టుదలతో నగర మేయర్ గుండు సుధారాణి గతంలో తెలుగుదేశంలో ఉన్న పరిచయాలతో మంత్రి సీతక్కను కలిసి చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. కాగా నగర మేయర్ హస్తం తీర్థం పుచ్చుకోవాలటే ముఖ్యంగా మంత్రి కొండా సురేఖ కొండా మురళీధర్‌రావులు ఒప్పుకుంటేనే మేయర్ సుధారాణి ఫలిస్తుంది. కాగా అసెంబ్లీ ఎన్నికల ముందు తూర్పు నియోజకవర్గంలో ఉన్న ఒక్క బీసీ కార్పొరేటర్‌ను కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నగర మేయర్‌ను చేస్తానని హామి ఇవ్వగా ఆ బీసీ కార్పొరేటర్ అయిన కొండేటి నరేంరద్ మరికొంత మంది మాజీ కార్పొరేటర్లు ముఖ్య నేతలతో ఎన్నికల ముందు కొండా దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. హస్తం తీర్థం పుచ్చుకున్న కొండేటి నరేందర్‌కు మేయర్ పదవి మరో ఎస్సీ సామాజిక వర్గ కార్పొరేటర్‌కు డిప్యూటి మేయర్ పదవిని ఇవ్వాలనే ఆలోచనలో కొండా దంపతులు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రాభోయే మూడు నెలల్లో ఓరుగల్లు నగర కార్పొరేషన్ చేజిక్కేనా...? చేజారేనా..? అనే చర్చ ఓరుగల్లు నగరంలో జోరందుకుంది. మరి ముగ్గురు నగర ఎమ్మెల్యేల వ్యూహం... కొండా దంపతుల స్కెచ్ ఫలిస్తుందా వేచి చూడాల్సిందే.

# భక్తుల పాలిట పెన్నిధి శ్రీలక్ష్మీనర్సింహస్వామి

**-రేపటి నుండి జాతర ప్రారంభం**

ప్రభాతవార్త- చెన్నారావుపేట: మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి భక్తుల పాలిట పెన్నిధిగా ఉంటూ కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతుంటాడు. అలాంటి చెన్నకేశవస్వామి జాతర మహోత్సవ వేడుకలకు అంతా సర్వంసిద్ధమవుతుంది. ఇందుకు గ్రామంలో ఆలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, కమిటీ సభ్యులు జాతర నిర్వాహణపై దృష్టిపెట్టారు.

**300 సంవత్సరాల క్రితమే వెలిసిన చెన్నకేశవస్వామి..**

కాగా గ్రామంలోని జాతర, స్వామివారికి సంబంధించిన గత పూర్వ వివరాలు ఆలయ పూజారి సముద్రాల సుదర్శనచార్యులు చెప్పిన కథనం, గ్రామస్తులు పురాణాల రూపంలోకి వెళితే సుమారు 300 సంవత్సరాల క్రితం గ్రామంలోని పెద్దగుట్టలో బాలచంద్రుడి రూపం లో కనిపించాడని పూర్వికులు చెప్పేవారన్నారు. అక్కడే పెద్ద గుట్టపై కోనేరులో స్నానాలు, బట్టలు ఉతకడం ఇతర కార్యకలాపాల మూలంగా స్వామి చిన్నగుట్టలోని సొరంగంలోకి వెళిశాడటున్నారు. గుట్టపై నేటికి ఏడు సంవత్సరాలు అనావృష్టి ఏర్పడిన నీళ్ల మాత్రం ఉంటాయంటున్నారు. చిన్నగుట్టలో ఉన్న సొరంగంలోనే స్వామివారికి పూజలు కొనసాగాయన్నారు.

**దొడ్డ మోహన్‌రావు చొరవతో ఆలయ నిర్మాణం..**

కాగా గ్రామాభివృద్ధి ప్రధాత పేదలకు అండగా నిలిచే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దొడ్డ మోహన్‌రావు ఈ ప్రాంతానికి ఎంతో సుపరిచితుడు. సొరంగంలో ఉన్న స్వామివారికి పూజల నిర్వాహణ భక్తుల ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్మాణానికి 2017లో ముందుకు వచ్చాదన్నారు. గుట్టపై ఆలయాన్ని నిర్మించి చెన్నకేశవస్వామి విగ్రహాన్ని ప్రతిష్టింప చేశాదన్నారు. ఇందుకు మోహన్‌రావు తన సొంత ఖర్చులతో ఆలయమే కాక భక్తులు, ప్రజల సౌకర్యార్థం వసతులు కల్పించి ఆదర్శంగా నిలిచాడన్నారు. మోహన్‌రావు ముందుకు రాకపోతే ఆలయం అభివృద్ధి జరిగేది కాదంటు న్నారు.

**-రేపటి నుంచి జాతర ప్రారంభం..**

కాగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రేపటి నుంచి జాతర ప్రారంభం కానుంది. ఈ నెల 14న గోదాదేవికళ్యాణం, 15న సంక్రాంతి



రోజు మహాజాతర బండ్లుతిరగడం, మొక్కుల చెల్లింపు జరుగనుండగా 16 కనుమ రోజున విగ్రహాల ఊరేగింపు చేపట్టనున్నారు. మార్గలి మాసం మొదలైన నాటి నుండే అర్చకులు నిత్యం పూజలు నిర్వహిస్తుండగా ప్రధాన జాతర మూడు రోజులు జరుగనుందన్నారు.

**-భక్తుల సౌకర్యార్థం జాతరలో ఏర్పాట్లు.. సర్పంచ్ భాస్కర్**

కాగా ఎంతో వైభవంగా చెన్నకేశవస్వామి జాతర నిర్వాహణకు అంతా సర్వం సిద్ధం చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ తెలిపారు. ఇప్పటికే గ్రామపంచాయతీ ద్వారా పారిశుద్ధ్య నిర్మాణ, విద్యుత్ దీపాల ఏర్పాట్లు కల్పిస్తున్నామన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తామన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి**

నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త



ఇటీవల అంతుచిక్కని వైరస్‌తో చేతికందే మిర్చిపంట పాడైపోవడంతో ఆ పంట నష్టబాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నందిగామ, రంగాపురం, రేల కుంట, ముచ్చింపుల గ్రామాలలో తెగుళతో పాడైన మిర్చిపంటలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరిశీలించారు. అనంతరం రైతులతో నష్టంపై అడగడంతో పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మిర్చి పంటను రకరకాల తెగుళ్ల ఆశించి ఆకుముడుత మద్య తెగుళు నల్లతామెరతో చాలామంది రైతులు మిర్చి పంటను నష్టపోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుకాలం కష్టపడి లక్షల రూపాల పెట్టుబడిని మిర్చి పంటకు ఉపయోగించినప్పటికీ ఆ పంట పాడైపోవడం పట్ల రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు పంట నష్టంపై స్థానిక ఎమ్మెల్యే కనీసం పంటలను పరిశీలించకపోవడం, రైతుల వద్దకు రాకపోవడం బాదాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే ఎకరాకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించి అన్నదాతలను ఆదుకోవాలని లేని పక్షంలో నష్టపోయిన అన్నదాతలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం రైతులకు బిఆర్ఎస్ శ్రేణులు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ ఆయా క్లస్టర్ల ఇంచార్జులు గండె శ్రీనివాస్‌గుప్తా, మాలోతు ప్రతాప్‌సింగ్, హింగ్లె శివాజీ, సర్పంచ్‌లు రత్నాకర్‌రావు, ప్రకాష్, ఎంపిటిసిలు, రవీందర్‌రావు, రాంబాబు, నాయకులు, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, కిరణ్, శేఖర్, వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఖిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు



చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త

గుట్టలు కొండలే కాకుండా ఏకంగా అత్యంత ఎత్తయిన పర్వతాన్ని అధిరోహించిన యువకుడు అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ ఔరా అనిపించుకొని గ్రామంలో ప్రత్యేకతను చాటుకున్నాడు. మండలంలోని పాతముగ్దుంపురం గ్రామానికి చెందిన ఇల్ల సతీష్ ఆఫ్రికాలోని ఓ కంపెనీలో జియాలజిస్ట్‌గా ఉద్యోగం చేస్తున్నాడన్నారు. గత సంవత్సరమే యువకుడు 5364 మీటర్ల ఎత్తులోగల మౌంట్ ఎవరెస్ట్ బేత్‌క్యాంప్‌ను అధిరోహించారని మండల ప్రజలు తెలిపారు. ఇదే మాదిరిగా జనవరి 8న యువకుడు మరో సాహసానికి ముందుకొచ్చాడు. అత్యంత ఎత్తులో ఉన్నటువంటి ఖిలిమంజారో పర్వతాన్ని ఈ నెల 8న ఎక్కడం ప్రారంభించాదన్నారు. నాలుగు రోజులు శ్రమించి 5894 మీటర్ల అడుగుల ఎత్తుఉన్న పర్వతాన్ని అధిరోహించావన్నారు. ఇవేకాకుండా గతంలో సతీష్ బంగిజంప్ ప్రయాణిస్తున్న విమానం నుండి ప్యారచూట్‌తో జంప్ చేయడం వంటి ఎన్నో సాహసాలు చేశాడన్నారు. ఇలా పర్వతాన్ని అధిరోహించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సంతోషాన్ని వ్యక్తం చేసి అతనికి సామాజిక మాధ్యమాల్లో అభినందించారు.

## గొల్లపల్లికి చేరుకున్న రాముడి అక్షింతలు

నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి శ్రీరాముల అక్షింతలు చేరుకోవడంతో గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అయోధ్యలో ఈ నెల 22 శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నారు. ఈ మేరకు రాముడి అక్షింతలను ఊరూరా పంపిణి చేస్తుండగా ఇందులో భాగంగా గ్రామానికి అక్షింతలు చేరుకోగా గ్రామసర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్‌గుడివద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవుడి అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## మిర్చి పంటను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని బాంజిపేట, మాదన్నపేట గ్రామాలలో మిర్చి పంటలను బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నామాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులకు జరిగిన పంట నష్టం గూర్చి తెలుసుకోగా మిర్చికి లక్షల రూపాయలు పెట్టుబడి పంటచేను పూతకచ్చే సమయంలో కుచ్చు ఎండు తెగులు బూడిదరంగు కాయ మారి (త్రిప్స్) ఎర్రనల్లి, పిండెలు మాడిపోయి చెట్టు ఎండిపోయి పూర్తిగా నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి వారికి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇంచార్జి మోతె పద్మనాభరెడ్డి, కట్ల సుదర్శన్‌రెడ్డి, కదారి కుమారస్వామి, రైతులు కట్ల సంపత్‌రెడ్డి, పిట్టల బిక్షపతి, అజ్మీర సాంబయ్య, దార్లం కనకయ్య, ఆరెల్లి మల్లికార్జున్, ఆరెల్లి కుమారస్వామి, దార్లం చంద్రశేఖర్, ఉప్పుల మల్లయ్య, ప్రవీణ్, సొరం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఎంపిజే తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త

స్థానిక మస్జీద్‌యందు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ జనసమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మూమెంట్ ఫర్ రిసెంట్ జస్టిస్ జిల్లా బాధ్యులు షేక్ జావిద్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎంపిజే జాతీయ రాష్ట్ర స్థాయి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తుందని కుటుంబంలో పని ప్రదేశాల్లో సమాజంలో మహిళలు వివక్షకు హింసను గురికాకుండా భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర బడ్జెట్లో సబ్‌ప్లాన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దేశంలో రాష్ట్రంలోనూ భాషాపరమైన మతపరమైన వివిధ సముదాయాలు కలిసి మెలిసి జీవించే శాంతియుతంగా సౌభాగ్య భరితమైన సమాజ నిర్మాణం కోసం ఎంపిజే ప్రయత్నిస్తుందన్నారు. దేశ రాష్ట్ర యువతకు జీవనోపాధి కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సందాని, మహమ్మద్ సోమాన్, హర్షత్, తదితరులు పాల్గొన్నారు.

## పతంగుల పండక్కి సినీనటి రాక

నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త

గ్రీన్ రిసార్ట్‌లో ఆదివారం ఉదయం 10గంటలకు కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు గ్రీన్ రిసార్ట్ నిర్వాహకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరోయిన్ మాధవిలతతో పాటు ప్రముఖ కమేడియన్, నటీ గీతాసింగ్ రానున్నట్లు తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింబించేలా పతంగులు పండుగతో పాటు, తెలంగాణ సంక్రాంతి పిండి వంటలతో ఫుడ్‌స్టాల్ నిర్వహించనున్నట్లు విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



మహముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త

యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ప్రతిష్టను విశ్వ వ్యప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి మాట్లాడారు. ఈకార్యక్రమంలో యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో వివేకానంద జయంతి ఉత్సవాలు



మహముత్తారం, జనవరి 12, ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి రత్నం సుబద్ర, జడనఈపటీసీ లింగమల్ల శారధ, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు. నీతి అయోగ్ జిల్లా టీం లీడర్ సారాకౌషల్, సర్పంచ్‌లు, యంపిటీసీలు, మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్, ఏపియం రామకృష్ణ, తదితరులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, యంపిటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, యువత పాల్గొన్నారు.

## దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి



మల్హార్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త

దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళితబధు కింద మంజూరైన వారికి నిధులను వెంటను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్.సంపత్, గౌరవ అధ్యక్షులు భూపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బూతం మధూకర్, ఉపాధ్యక్షులు మేడిగడ్డ దుర్గారావు, పులి రామన్న, పసుల నరేష్, కోశాధికారి మందపల్లి మమత, సలహాదారులు బొబ్బిలి వెంకన్న, రాధారపు స్వామి, నార రమేష్, మంతెన సమ్మయ్య, కన్వీనర్ వేమునూరి జక్కన, కో-కన్వీనర్ పంతకాని లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి జాడి రాజబాపు, సహాయకార్యదర్శి వేములవాడ రాజబాబు, సోషల్ మీడియా ఇంచార్జ్ మంత్రి రాజబాపు తదితరులు పాల్గొన్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

## వివేకానందుని బోధనలను అనుసరణీయం

-ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు

కాటారం, జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలుస వంతన మాట్లాడుతూ..వివేకానందుని బోధనలను అనుసరణీయమని తెలిపారు. పాఠశాల కరస్పాడెంట్ వలుస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఏ పేరును స్మరిస్తే ఒళ్లు జలధరిస్తుందో, ఏ రూపాన్ని చూస్తే దేశభక్తితో మనస్సు నిండిపోతుందో ఆ రూపమే, భరతమాత ముద్దుబిడ్డ ప్రపంచానికే తలమానికమైన భారతీయ ధర్మాన్ని ఘనతలను చాటి చెప్పిన ఆ మహానుభావుని జన్మదిన జాతీయ యువదినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని శ్లాఘించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, చీమల రాజు, మధు, డిబాస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## నాణ్యమైన మిరపను ఉత్పత్తి చేయాలి

-స్పైసెస్ బోర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ విష్ణణ



మల్హార్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రజాపరిష్ కార్యాలయంలో నిర్వహించిన మిరప పంట నాణ్యతాభివృద్ధి కోసం రైతులకు శిక్షణ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డ్ వరంగల్ రీజన్ అడిషనల్ డైరెక్టర్ విష్ణణ మాట్లాడారు. ప్రస్తుత భారతదేశం 52రకాల స్పైసెస్‌ను 182దేశాలకు ఎగుమతి చేస్తుందని, అలాంటి మనదేశంలో నాణ్యమైన మిరప పంట సాగు అవుతుందని మనదేశంలో పండే ముఖ్యంగా తెలంగాణలో పండించే మిరపకు విదేశాల్లో భారీ డిమాండ్ ఉందని, కానీ రైతులు మితిమీరిన క్రిమిసంహారక మందుల వినియోగంతో మిరప పంటపై క్రిమిసంహారక అవేశేషాలు బయటపడడంతో నాణ్యతపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని, రైతులు మిరపలో తేమ శాతం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహర్‌రావు, స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, శాస్త్రవేత్త ఉపేందర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, సింగిల్ యూనిట్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య, రైతులు సేరాల వెంకటేశ్వరరావు, కిషన్ నాయక్, జక్కుల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానందుని జయంతి వేడుకలు



మల్హార్‌రావు, జనవరి 12, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుడి చిత్రపటానికి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి అధ్యాపకులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, స్వరూపరాణి, నరేష్, రమేష్, రవి, జైపాల్, ఉమామహేశ్వరి, కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త

నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని గుడిమహేశ్వరం గ్రామంలో దుగ్గొండి ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకులో ఖాతాలు పొంది పొదుపు చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అడుప సుధాకర్, సొసైటి చైర్మన్ బట్టు పైడయ్య, ఉపసర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

-సిఐ హతీరామ్



చెన్నారావుపేట, జనవరి 12, ప్రభాతవార్త

భక్తిపారవశ్యంతో ప్రశాంతంగా జరుగాల్సిన జాతరలో కావాలని అల్లర్లు సృష్టించే వారిపై చట్టరీత్య చర్యలు ఉంటాయని నెక్కొండ సిఐ హతిరామ్ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర ఈ నెల 14, 15, 16వ తేదిల్లో జరుగనుంది. ఇందుకు ముందస్తుగా ఏర్పాట్లపై స్థానిక ఆలయం వద్ద శుక్రవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే లింగగిరి జాతరకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. అలాంటి జాతరను అందరి సహకారంతో విజయవంతం చేసుకోవాలన్నారు. జాతరలో పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అడుగడుగునా నిఘా ఉంటున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరను కేవలం భక్తిగా చూడాలి తప్పా ఇబ్బందులకు తావు ఉండవద్దన్నారు. ఇందుకు గ్రామపంచాయతీ నిర్వాహణపై దృష్టిపెట్టాలన్నారు. భక్తుల సౌకర్యార్థం జాతరలో సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ పస్తం శ్రీనివాస్, గ్రామసర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో సింగిల్ యూత్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

– మంత్రి కొండా సురేఖ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అన్నారు. అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పచ్చదనం పెంపుకు ఎంతగానో ప్రాధాన్యతను ఇస్తున్నామో, నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంతగా తగ్గించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనార్థాలు ఉన్నాయని అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను మన పరిసరాలు గాలి, నీరు కలుషితం అవుతున్నాయని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గ్లాస్ బాటిల్స్ లేదంటే స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని సూచించారు.

# నీకున్న అర్హత ఏంది .. నాకు ఉన్న అర్హత ఏంది..

**-సర్వ సభ్య సమావేశంలో ఉవ్వెత్తున ఎగిసిన సర్పంచ్‌లు**

**-సమావేశానికి హాజరైన జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్**

**-చైర్మన్‌పై తిరగబడ్డ సర్పంచ్‌లు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న ఎంపీడీఓ తుర్పాటి సునీత ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చెయ్యగా ముఖ్యఅతిధులుగా జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్ సర్వసభ్య సమావేశానికి హాజరు కాగా భావు పెట్ సర్పంచ్ దాట్లా రాము ఎంపీటీసీ ఇంద్రసేనారెడ్డి లేసి మాట్లాడుతున్న సమయంలో విషయాలపై స్పందించి నాకున్న అర్వత నీకు లేదని అనడంతో సభ్యులంతా నిమ్మనపోయారు. నీకున్న తర్వాత ఏంది నాకున్నదేంది ప్రజలు ఎన్నుకోబడ్డ నేను నువ్వు ప్రజలు ఎందుకు ఉంటేనే గెలిచావు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు పనులకు సంబంధించిన ఎక్సలెంట్ విషయంలో తలెత్తిన వివాదంపై మీ ఇంట్లో కెళ్ళి ఇస్తున్నావా ప్రభుస్‌తో సంబంధించిన బడ్జెట్‌ను తప్పుదోవ పట్టించడం ఏందని ప్రశ్నించగా ఆరు గంటలపై నిర్లక్ష్య ధోరణి కాంగ్రెస్ ప్రభుత్వం తీస్తా వస్తుందని అనడంతో ఇంద్రసేనారెడ్డి కల్పించుకొని దళితులకు సంబంధించిన దళిత బంధు, మూడెకరాల భూమి 57 సంవత్సరాల నిండిన వయసు వాళ్ల వారికి ఇతర వాటిపై 9 ఏళ్లు పరిపాలించిన తెలంగాణ ప్రభుత్వంపై లేదని, కరీంనగర్ జిల్లాలో వైస్ చైర్మన్‌గా చేసి హన్మకొండ జిల్లాకు చైర్మన్‌గా చేస్తున్న రాజకీయ పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేసిన ఇంద్రసేనారెడ్డి నువ్వు ఒకరిని కించపరడచం నీ వృత్తి ధర్మం కాదని అన్నారు. సర్వసభ్య సమావేశానికి సొసైటీ బ్యాంక్ చైర్మన్ రావడం ఏంది..? సర్వసభ్య సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కాగా సమావేశంలో జెడ్పి చైర్మన్ ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీవో తూర్పాటి సునీత, తహసిల్దార్ జగత్ సింగ్ సమావేశానికి హాజరుకాగా సమావేశంలో జడ్పీ చైర్మన్ బావుపేట్ విషం గ్రామ అభివృద్ధి రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన ఎఈ ప్రణయ్ తీర్మానం చేసిందని, ఆ విషయం జెడ్పి చైర్మన్ డాక్టర్ మరేపల్లి సుధీర్ కుమార్ సభలో ప్రోత్సహించగా రూ. 2లక్షల దానికి రూ. 11లక్షలకు సంబంధించిన ఎక్స్లెంట్ చేయడం ఏందని, సభలో ప్రోత్సహించక విషయంపై భవపేట్ సర్పంచ్



దాట్ల రాముపేటకు వచ్చి ప్రజల ముందు చెప్పాలని, అనగా మీరు హన్మకొండకి రావాలని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ వాక్యాలపై విసిగెత్తిన సర్పంచ్ దాట్ల రాము, ఎంపీటీసీ ఇంద్రసేన రెడ్డి, ఎంపీటీసీ గొర్రె అదాం సమావేశం నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపీటీసీ, చెవుల కొమురయ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు అన అధికారులు పాల్గొనగా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎక్సైజ్ సాంఘిక సంక్షేమ ఆర్టీసీ అధికారులు తు రాకపోవడం గమనం వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోనుటకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలియజేస్తున్నారు.

## కేయూ ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాతో అవగాహన ఒప్పందం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12

ప్రభాతవార్త :

న్యాక్ ఎ గ్రేడ్ విశ్వవిద్యాలయం, కేయూ న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీనికి సంబంధించిన అవగాహన పాత్రలను విశ్వవిద్యాలయం తరుపున రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావు ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా తరుపున ఆసంస్థ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు సీఎస్. రాజవోలు వెంకటరమణ మార్చుకున్నారు. కేయూ ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా మధ్య కుదుర్చుకున్న ఒప్పందం వల్ల రెండుసంస్థల మధ్య అకాడమిక్ వాతావరణంలో సహకరించు కుంటాయి. తద్వారా విద్యార్థులకు కంపెనీ సెక్రటరీ రంగంలో శిక్షణ ఇవ్వడానికి ఉపయోగపడుతుందని, గొప్ప ప్లేస్ మెంట్ పొందడానికి చాలా అవకాశాలు ఉన్నాయని ఆసక్తి, ఎంపికచేసిన విద్యార్థులకు 21నెలల శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహాచారి, డీన్ ఆచార్య పి. అమరావేణి,



పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య రాజేందర్ కట్ల, డా. ఫణీంద్ర, డా. ప్రగతి, డా. పృథ్వీరాజ్, పాల్గొనగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా నుంచి సంస్థ హైదరాబాద్ చాప్టర్ చైర్‌పర్సన్ సీఎస్. తంగిరాల లలిత దేవి, మహాదేవ తిరునగరి తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12

ప్రభాతవార్త :

భారతదేశంలో ఆధునిక భావాల పెంపుదలకు కృషిచేసిన మొదటి మహిళ అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని స్వారో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో ఏర్పాటు



చేసిన మహిళా అధ్యాపకుల సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ మాట్లాడుతూ 19వ శతాబ్ధంలో భారతదేశంలో నెలకొన్న సాంప్రదాయక వ్యవస్థపై ఆధునిక భావాలతో కూడిన సామాజిక వ్యవస్థను నెలకొల్పాలని భావించిన సావిత్రిబాయి పూలే గొప్ప ఆదర్శకురాలని అన్నారు. ఈసందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులు అందరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ సరళదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

ముల్కనూర్‌లో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు మండల యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడికందుల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు యువజన అసెంబ్లీ ప్రధాన క్యాదర్శి పోచంపల్లి రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ టికెట్స్ పంపుతున్న వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మీసం మహేష్, కాసగోని బాలకృష్ణ, గడ్డం శివ, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్, అసెంబ్లీ కార్యదర్శి ఆదరి చిట్యాలి అనిల్, సాగర్, వినయ్, సురేష్, రాజు, మహేందర్, మణిదీప్, సందీప్, రాజేందర్, గుడి కందుల వంశీకృష్ణ, కైసర్ అరుణ్, మేక రాజు, అఖిల్, కన్నెబోయిన రమేష్ పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## వివేకానందుడి జయంతి వేడుకలు

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ములన్కనూర్ ఏకేవీఆర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడు కలు ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం రోజున ఏ కెవిఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచచ మేధావి ఆధ్యాత్మిక వేత్త ఐక్యరాజ్యసమితిలో భారతదేశపు గొంతు వినిపించిన మహానుభావుడని కొనియాడారు. అతడు సూక్తులు జీవన మనుగడకు దిక్సూచిగా తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన దివ్యాంగులు

ప్రభాతవార్త- కరీమాబాద్:



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఓపీ ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య దృష్టికి తీసుకెళ్లడంతో కలెక్టర్ స్పందించి వెంటనే ఏర్పాట్లు చేపట్టి ప్రత్యేక ఓపి ఏర్పాటు చేసింది. ఇందుకు గాను ఎంజీఎం సూపిరిండెంట్ డా. చంద్రశేఖర్‌కు దివ్యాంగులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యఓఉలు రాజేందర్, చక్రపాణి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తగు జాగ్రత్తలతో పండుగ వేడుకలను నిర్వహించుకోవాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ పరిధిలోని 18 జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారులకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి పలు సూచనలు చేశారు. విద్యుత్ తీగలు, సెల్ ఫోన్ టవర్‌లు ఉన్న చోట గాలి పటలు ఎగురవేయడకూడదన్నారు. విద్యుత్ తీగలు, స్థంబాలు చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయకూడదన్నారు. రోడ్ల వెంట గాలి పటాల కోసం పరుగులు పెట్టవద్దు. ప్రమాదాన్ని ప్రాణం మీదికి తెచ్చుకోకూడదన్నారు. ఇంటి డాబాలపై విద్యుత్ లైన్లు ఉన్న దగ్గర పతంగులు ఎట్టి పరిస్థితుల్లో ఎగురవేయకూడదు. తల్లిండ్రులు పెద్దవాళ్లు, తప్పకుండా పిల్లలు డాబాల మీదికి వెళ్లకుండా చూడాలన్నారు. ఆరు బయట కాలి ప్రదేశాలలో మైదానాలలో మాత్రమే ఎగురవేయాలి. తల్లిదండ్రులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. పతంగుల కొరకు ఒక మిద్దెపై నుండి మరొక మిద్దెపైకి దూకి ప్రమాధాన్ని తెచ్చుకోకూడదని పతంగుల పట్ల చాలా జాగ్రత్తలు వహించాలని లేనిపోని ఇబ్బందులు తెచ్చుకోవద్దని, ఎటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

## ఘనంగా వివేకనంద జయంతి వేడుకలు

ప్రభాతవార్త- కరీమాబాద్:



స్వామివేకనంద జయంతి సందర్భంగా పాపయ్‌పేట చమన్ దగ్గర ఉన్న స్వామివివేకనంద విగ్రహానికి 23వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొండ శ్రీనివాస్, దొంతుల రాజేష్, మంత్రి కమలాకర్ పూలమాల వేసి నివాళ్ల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకనందుని జీవితం యువతకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ప్రయణించాలన్నారు.

# రైతులు విత్తన శుద్ధిని విధిగా చేసుకోవాలి

**ములుగు ఏడీ కంటె శ్రీపాల్**

**మండల వ్యవసాయాధికారి ఎం.కళ్యాణి**

ములుగు, జనవరి 12, ప్రభాతవార్త : ప్రస్తుతం యాసంగి సీజన్ ప్రారంభమైతున్నందున రైతులు విత్తన శుద్ధి చేసుకోవాలిని అప్పుడే వరినారు తెగుళ్ల బారిన పడదని ములుగు ఏడీ కంటె శ్రీపాల్ తెలిపారు. వెంకటాపూర్ మండలంలో వ్యవసాయాధికారి కళ్యాణి తో కలిసి శుక్రవారం వరినారు మళ్లను పరిశీలించి రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. కిలో విత్తనాలకు 3 గ్రాముల కార్బండజైమ్ కలిపి 24 గంటలు నానబెట్టాలని, దీనివల్ల నారుమడిలో ఆకుతినే పురుగు, ఉల్లికోడు ఆశించకుండా ఉండదని ఆయన పేర్కొన్నారు. నారుమడిలో కలుపు నివారణకు ఎకరాకు బ్యూటక్లోర్ 1.5 మి.లీ ఒక లీటరు నీటితో కలిపి విత్తిన 7 లేదా 8వ రోజున మడిలో నీటిని తొలగించి పిచికారి చేయాలన్నారు. చలి ప్రభావం నుండి నారుమడిని కాపాడుకోవడానికి సాయంత్రం నీటిని తీసి పగటిపూట వెచ్చటి నీరు పెట్టాలని తెలిపారు. జింక్ లోపం వలన ఆకులపై మచ్చలు ఏర్పడుతాయని వాటిని నివారించడానికి లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. విత్తిన పది రోజుల్లో కార్బోప్యూరాన్ 3 జి గుళికలు అరగుంట నారుమడికి 150 గ్రాముల చొప్పున చల్లాలని, లేదా మెనోక్రోటోఫాస్ 1.6 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, దీనివల్ల కాండం తొలుచు పురుగును నివారించవచ్చునని తెలిపారు. నారుమడిలో



అగ్గితెగులు నివారణకు 0.5 గ్రాముల ట్రైసైక్లాజోల్ లేదా 2.5 మి.లీ కాసుగమైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని ఏడీ కంటె శ్రీపాల్ రైతులక సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వై. జీవన్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

### ఇంటింటికి చేరుకున్న శ్రీరాముని అక్షింతలు



ప్రభాతవార్త కన్నాయిగూడెం: అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను శుక్రవారం బుట్టాయిగూడెం, కొత్తూరు గ్రామాల ప్రజలు తమ గ్రామాల్లోకి భక్తి శ్రద్ధలతో తీసుకొచ్చారు. అనంతరం అక్షింతలను గ్రామాల్లోని వాడల్లో ఊరేగిస్తూ ప్రతి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం ఎంపీపీ జనగాం సమ్మక్క, బుట్టాయిగూడెం సర్పంచ్ కావేరి పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుట్టాయిగూడెం, కొత్తూరు ప్రజలు, యువకులు, నాయకులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### జిల్లా జడ్జిని కలిసిన ములుగు ఎస్పీ



ములుగు, జనవరి 12, ప్రభాతవార్త : ములుగు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి లలిత శివ జ్యోతిని ములుగు జిల్లా ఎస్పీగా నూతనంగా విధుల్లో చేరిన శబరీష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలుపగా, జడ్జి జిల్లా ఎస్పీని అభినందించారు. అనంతరం ఇరువురు లోక్ అదాలత్ కేసులు, లా అండ్ ఆర్డర్ సంబంధిత అంశాలపై సుదీర్ఘ చర్చించారు.

### ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలి




గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త గూడూరు మండలంలో జనాభా దామాషా ప్రకారం ఆధార్ సెంటర్ల సంఖ్యను పెంచుటకు అధికారులు చర్యలు చేపట్టాలని యుఎస్ఎఫ్ఐ మండలశాఖ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు మండలశాఖ ప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మొత్తానికి ఒకే ఆధార్ సెంటర్ ఉన్న కారణంగా తమ సేవలకు కేంద్ర నిర్వాహకులు ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో కొత్త ఆధార్ కార్డులు తీసుకునేందుకు, ఉన్న ఆధార్‌కార్డులలో మార్పులు చేర్పులు చేసుకునేందుకు మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆధార్ సెంటర్ ముందు పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. నిర్వాహకులు ప్రజలను చీదరించుకుంటున్నారని ఆరోపించారు. ఈ సమస్యలన్నీ తెలిసి కూడా ఎవరు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా 50వేల జనాభా ఉన్న గూడూరు మండలంలో ప్రతి పదివేల జనాభాకు ఒక ఆధార్ కేంద్రం చొప్పున మరో నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎం సందీప్, టి అరుణ్‌కుమార్, ఎస్ శోభన్, బి దినేష్ తదితరులు ఉన్నారు.

### ఆటో కార్మికులను ఆదుకోవాలి

గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని, ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టేందుకు సహకరించాలని గూడూరు మండలానికి చెందిన ఆటో కార్మికులు మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం ఆటో యూనియన్ మండలశాఖ ఆధ్వర్యంలో మానుకోట తరలివెళ్లిన ఆటో కార్మికులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మహిళలందరూ ఆర్టీసి బస్సుల్లో ఎక్కడంతో ఆటోల్లో ప్రయాణించే వారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని, ఫలితంగా ఆటోలకు గిరాకి లేక ఉపాధి కోల్పోవాల్సి వస్తున్నదని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలాగా వారి దృష్టికి తీసుకువెళ్లాలని ఆటో కార్మికులు ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ఆటో కార్మికులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తంగళ్లపల్లి కృష్ణ, దుర్గాల సోమశేఖర్, సోమనర్సయ్య, పొన్నం నర్సయ్య, అశీష్, కుమార్, మహమూద్, శ్రీను, ఎల్లయ్య, సాంయ్య పాల్గొన్నారు.

### టీఎన్‌జీవోస్ యూనియన్ బలోపేతం చేయాలి

–ఆకుల రాజేందర్

ప్రభాతవార్త- సుబేదారి: టీఎన్‌జీవోస్ కాజీపేట యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నికలు కలెక్టరేట్‌లోని టీఎన్జీవోస్ భవన్లో జరిగాయి. కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్ వ్యవహరించారు. ఈ సదర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, వారికి అందుబాటులో ఉండి వారి ఇబ్బందులను తన దృష్టికి తీసుకువస్తే వాటికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్‌సుందర్, రామునాయక్, లక్ష్మిప్రసాద్, సలీం, రాజమౌళి, సురేష్, రాజేష్‌ఖన్నా, రామ్‌ప్రసాద్, భగవాన్‌రెడ్డి, జ్యోతి మంజుల పాల్గొన్నారు.

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడదాం**

**ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు**

**ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**



ములుగు, జనవరి 12, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తామని నూతనంగా ఎంపికైన టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, కార్యదర్శి మేడి చైతన్యలు అన్నారు. టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజును, కార్యదర్శి మేడి చైతన్యను, అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారిని లాల్ నాయక్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ములుగు తాలుకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు మహిళా ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి రాజేశ్వర్ లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా శాలువాలు, పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పోలు రాజు, మేడి చైతన్యలు మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసి, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజల సంక్షేమానికి పాటుపడుదామని సూచించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అయ్యేల పనిచేయాలని కోరారు.

### ఆగమ్మ కుటుంబ సభ్యులకు పలువురి పరామర్శ

**నిమ్మల ఆగమ్మ మృతి బాధాకరం**

**కలాం ఫౌండేషన్ కార్యదర్శి పి.సలేంద్రం**



వెంకటాపూర్, జనవరి 12, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామానికి చెందిన నిమ్మల ఆగమ్మ (90) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి మృతురాలు ఆగమ్మ కుమారులు పీఏసీఎస్ సీఈఓ నిమ్మల తిరుపతిని, ఫీల్డ్ అసిస్టెంట్ నిమ్మల నర్సయ్యలను వారు శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారులు తిరుపతి, నర్సయ్యలు తమ తల్లిని మంచిగా చూసుకున్నందునే తొంబై ఏళ్ల జీవించిందని తెలిపారు. ఆగమ్మ కుటుంబం బాధాకరమని, ఆమె లోటును ఎవరు తీర్చలేరని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.

# యువత వివేకనందుని స్ఫూర్తిగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

**-వరంగల్ కమీషనరేట్ సిపి అంబర్ కిషోర్‌ఝా**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: నేటి యువత వివేకనందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ పోలీస్ కమీషనరేట్, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(కిట్స్) కళాశాల ఆధ్వర్యంలో వివేకనందుని 161 జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని కిట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలోనే యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశమని, యువత యొక్క శక్తి యుక్తులను నైపుణ్యాలను వ్యక్తిగత జీవితానికి సమాజానికి ఉపయోగపడే విధంగా మలుచుకోవాలని, ఆశయాలు ఆకాంక్షలతో వినూత్నమైన ఆలోచనలతో రేపటి భవిష్యత్ తరానికి వంతెన లాగా ఉండేది. యువత మాత్రమేనని




సాహసం చేయాలన్నసంస్కరణలు రావాలన్నా అది యువతకు మాత్రమే సాధ్యమని చెప్పారు. వరంగల్ పోలీస్ కమీషనర్ కిషోర్ అంబర్‌ఝా మాట్లాడుతూ యువత అంటే కేవలం వయసు దృష్టిలో పెట్టుకొని చూడవద్దని, బుద్ధికుశలతో చురుకుదనంతో ఉప్పేంగే ఉత్సాహం, ఎప్పుడు సంతోషంగా ఉల్లాసంగా ఉండగలిగేతే యవ్వనంగా ఉన్నట్టేనని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బిల్ట్‌పై సీఎం చర్చలు కార్మికుల్లో ఆశలు..

# బిల్ట్ కార్మికులకు న్యాయం చేయాలి

**కాంగ్రెస్ పార్టీది చేతల ప్రభుత్వం**

**యాజమాన్యంతో, ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం**

**ప్రభుత్వం చర్యలతో కార్మికుల్లో ఆశలు**

**కమలాపురానికి మంచి రోజులు రావాలి**

**ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతా పరమాత్మ**



**మంగపేట జనవరి12, ప్రభాతవార్త**

కమలాపురం బిల్ట్ కార్మికులకు న్యాయం చేస్తామని తెలిపిన బీఆర్ఎస్ పార్టీ వారిని గాలికి వదిలేసిందని, తెలంగాణా వచ్చిన తర్వాత మొట్ట మెదటగా మూతపడిన పరిశ్రమ బిల్ట్ దానిని పున ప్రారంభించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మళ్ళీ ఎవరు పున ప్రారంభించినా నష్ట పోయిన బిల్ట్ కార్మికులను ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చింతా పరమాత్మ అన్నారు.

గతంలో అనేక సౌకర్యాలు పొందిన కార్మికులు నేడు దినసరి కూలీలుగా మారారని పరమాత్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు బిల్ట్‌ను కొనుగోలు చేసినా గతంలో అనేక సంవత్సరాలుగా బిల్ట్‌ను నమ్ముకుని పని చేసిన కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కూడా కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు అండగా అలుపెరగని పోరాటం చేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క సైతం కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని నడీ రోడ్డుపై భైఠాయించిన సందర్భాలు ఉన్నాయని పరమాత్మ గుర్తు చేశారు. బిల్ట్ ఫ్యాక్టరీ ఎవరు కొన్నా, ఎవరు పున ప్రారంభించినా గతంలో బిల్ట్‌ను నమ్ముకుని పని చేసిన కార్మికులను వట్టి చేతులతో ఏదో తూతూమంత్రంగా ఒక్కో కార్మికునికి రూపాయలు 10లక్షల నుండి 15లక్షల వరకు రావాల్సి ఉండగా 50వేల నుండి 1.5లక్షలు వారికి తెలియకుండా కార్మికుల అక్కౌంట్‌లలో వేయడం జరిగిందని ఈవిధంగా గత యాజమాన్యం బిల్ట్ కార్మికులను తీవ్రంగా నష్ట పరిచిందని అదే సెటిల్‌మెంట్ అనడం సబబు కాదన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వ మని అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే మంత్రి సీతక్క అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబందిత అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి త్వరగా పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాకారం ఉంటుందని వారికి తెలియజేయడం బిల్ట్ కార్మికుల పట్ల కాంగ్రేస్ పార్టీకి ఎంత చిత్తశుద్ది ఉందో అర్ధమవుతుందని పరమాత్మ అన్నారు. గతంలో సీతక్క అసెంబ్లీలో బిల్ట్ గురి ంచి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తే బిల్ట్ సమస్య తమకు తెలుసునని వారికి న్యాయం చేస్తామని తెలిపి చేతులు దులుపుకున్నారని వారు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చ లేదని ఆయన విమర్శించారు. చాలా మంది కార్మికులు ఆర్ధిక ఇబ్బందులతో మృతి చెందారని, వారి కుటుంబాలకు కూడా బిల్ట్ యాజమాన్యం నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే సంబందిత అధికారులతో, కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరపడంతో మళ్ళీ బిల్ట్‌పై ఆశలు చిగురిస్తున్నాయి, కమలాపురం గ్రామానికి మళ్ళీ పూర్వ వైభవం రావాలని, కార్మికుల కుటుంబాలకు న్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు పరమాత్మ పేర్కొన్నారు.




## అయోధ్యపురంలో అక్షితల పంపిణి



గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్య పురం గ్రామంలో శుక్రవారం అయోధ్య రాముడి అక్షితలను భక్తులు ఇంటింటికి పంపిణి చేసారు. వారం రోజుల క్రితం గూడూరు లక్ష్మీనారాయణస్వామి దేవాలయం నుండి తీసుకువెళ్లిన శ్రీరాముడి పూజిత అక్షితలను ఆ గ్రామంలోని ఆలయంలో భద్రపరచి శుక్రవారం పంపిణి చేపట్టారు. రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఆలయంలో పూజాదికాలు నిర్వహించిన తర్వాత ఇంటింటికి వెళ్లి అక్షితలను అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసీరాం, కంకటి ముక్తేశ్వర్‌గౌడ్, బొల్లం సాంబమూర్తి, భూక్య వెంకన్న, ఆగారెడ్డి, వేణులతో పాటు పలువురు ఆ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది



దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం గరుడ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ ఆటలను ప్రారంభించారు. అనంతరం స్వామివివేకనంద చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో శారీరక దారుడ్యం మానసిక ఉల్లాసం వస్తుందన్నారు. క్రీడలు భవిష్యత్తులో మంచి మార్గం చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూస సమత రాజు, ఎర్రల్ల బాబు, తోకల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి కిరణ్‌రెడ్డి, రవీందర్‌రావు, ఆవుల నర్సింహారెడ్డి, దంజ్యానాయక్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## వివేకనందుని ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరించాలి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

స్వామివివేకనంద ప్రపంచానికి చూపించిన టువంటి మార్గం ఎంతో ఆదర్శనీయమని మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. స్వామివివేకనంద జయంతి సందర్భంగా హనుమకొండలోని బాలసముద్రంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివివేకనంద ఆలోచనలను యువత ఆచరించి ఉన్నత వ్యక్తులుగా తయారు కావాలని అన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజాసంఘ యూత్ అధ్యక్షుడిగా నాయిని భరత్

ప్రభాతవార్త- కరీమాబాద్:

మేడ్చల్ జిల్లాకు చెందిన కుల్లా సతీష్‌ని తెలంగాణ బసీ ప్రజా సంఘం యూత్ అధ్యక్షుడిగా నాయిని భరత్ హైదరాబాద్‌లోని చిలుకనగర్‌లో స్వామివివేకనంద జయంతి ఉత్సవాల్లో నియామకపు పత్రాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అద్యక్షుడు కుంబంపెల్లి సతీష్‌యాదవ్, రాష్ట్ర బీసీ యువజన నాయకులు పగడాల భరత్, వెలకుర్తి నాగరాజు, పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో వివేకానందుని జయంతి వేడుకలు



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 ప్రభాతవార్త :

హన్మకొండ నంబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాలలో శుక్రవారం వివేకానం దుని 161వ జయంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువత లక్ష్యం లేకుండా ముందకు సాగుతుందని, లక్ష్యం లేని యువత భారతదేశానికి చేటు అన్నారు. వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్లేనని మనకు బోధించిన భారతీయ తత్వవేత్త వివేకానందుడని ఆయనను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమపేరుతో మోసం చేసిన ప్రియుడు

**పోలీస్ స్టేషన్లో కేసుపెట్టా,ఐనా పట్టించుకోవడం లేదు**



ఇనుగుర్తి, జనవరి 12, ప్రభాతవార్త

గత 8సంవత్సరాల క్రితం నన్ను రెండో బార్యగా ప్రేమించి పెండ్లి చేసుకుంటానని చెప్పి నన్ను ఇప్పుడు పట్టించుకోవడం లేదని ప్రియుడి ఇంటిముందు భైటాయించిన వైనం మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాదితురాలు శ్రీలత తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....ఇనుగుర్తి గ్రామానికి చెందిన బిసి సామాజిక వర్గపు కావ టి శ్రీనివాస్,నేను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మొటమని శ్రీలతను గత 8సంవత్సరాల క్రితం ప్రేమించి నన్ను శారీరకంగా వాడుకుంటు ఒక బిడ్డకు తల్లిని చేశాడు.కానీ ఇప్పుడు నీతో సంబందం లేదని అంటున్నాడు.నేను పోలీస్ స్టేషన్లో గత 13 రోజుల క్రితం కేసుపెట్టా ఐనా ఇంతవరకు పట్టింపులేదు.నాకు నా కుమారుడికి తగిన న్యాయం జరిగే వరకు ఇంటివద్దనుండి కదిలేదని ఇంటిముందు భైటాయించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ కార్యవర్గం

కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త

కాంగ్రెస్‌పార్టీ ఎస్టీ సెల్ మండలశాఖ పూర్తి కార్యవర్గాన్ని నియమించినట్లు మండల అధ్యక్షుడు భూక్య వెంకన్న తెలిపారు. కార్యవర్గ అధ్యక్షుడిగా రమేష్‌నాయక్, కార్యదర్శిగా రామునాయక్, ఉపాధ్యక్షులుగా బాదావత్ శంకర్, వాంకుడోతు రవి, సహాయ కార్యదర్శిగా నూనావత్ జలంధర్, కోషాధికారిగా జాటోతు శంకర్, ముఖ్య సలహాదారులుగా దారావత్ బాలు, గుగులోతు వెంకన్న, జాటోతు శ్రీనివాస్, వాంకుడోతు సర్వన్, గుగులోతు రాములు, గుగులోతు రాజేందర్, బానోతు రూప్‌సింగ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. మాజీ పిసిసి సభ్యుడు గుగులోతు దస్రునాయక్ సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.

## ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటి

ప్రభాతవార్త- సుబేదారి:

కుడికాల మల్లేషం మెమోరియల్ ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశాంత్ నగర్ పార్క్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఇయోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి కూతురు నాయిని గోదారెడ్డి దాత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాయిని గోదారెడ్డి, ఐసిడీఎస్ జిల్లా ఆఫీసర్, మధురిమ, కాజీపేట ట్రాఫిక్ సిఐ సుజాత, కార్పొరేటర్లు రాములు, పింగిళి కాలేజి లెక్చరర్లు మాధవ్ర, అడ్వకేట్ గోపికా, షణ్ముఖ, బ్యూటీ పార్లర్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ రజిత, లహరి ముగ్గుల పోటీలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ శమీమ్, మిద్దెల శివరంజని, ముప్పిడి ప్రగతి నిర్వహించారు. గెలిచిన విజేతలు మొదటి బహుమతి అనూషా, రెండవ బహుమతి ఏ.అరుణశ్రీ, మూడవ బముమతి ఎం.స్వర్ణలతలకు అందజేశారు.



# ప్రభుత్వ భూమిని సెంటు కూడా వదిలిపెట్టం

**-భూకబ్జాదారులను హెచ్చరించిన ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్,జనవరి12,(ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో భూకబ్జాదారులు చేతిలో ఉన్న సెంటు భూమిని కూడా వదిలిపెట్టే ప్రసెక్తే లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భూకబ్జాదారులను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నూతనంగా మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నుకోబడిన మొట్టమొదటిసారిగా మున్సిపల్ సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యేకు బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావును కూడా సత్క రించారు. ఈ సందర్భంగా జరిగిన సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతమంది బినామిల పేరుతో భూఆక్రమణలకు పాల్పడ్డారని అట్టి భూమిని తిరిగి ప్రభుత్వానికి స్వచ్ఛ ందంగా అప్పగించాలని లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అవినీతితో మహబూ బాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి నోచు కోలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ అబద్దాల జీవోలు అమలు చేయడమే గాని నిధులు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటికి



రూ.50కోట్లు మంజూరు చేసినట్లు హడావిడి చేశారని, ప్రతి వార్డుకు 50లక్షలు అని చెప్పి శంకుస్థాపనలు చేసి ఎక్కడి పనులు అక్కడే నిలిపివేశారని అన్నారు. మహబూబాబాద్ చుట్టుప్రక్కల ఏరియాలో ఎఫ్‌టిఎల్ పేరుతో ఉన్న భూము లన్ని ఆక్రమణకు గురైయ్యాయని వాట న్నింటిని సర్వే చేయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసు కుంటామన్నారు. ధరణిలో ఉన్న అనేక లోపాలు ఉన్నాయని వాటన్నింటిని సవరించి భూమాత పేరుతో త్వరలో కొత్త పథకాన్ని తీసుకో స్తామన్నారు. రైల్వేలైన్‌పై ఉన్న ఓవర్ బ్రిడ్జి నాసిరకంగా ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి మరామత్తు పనులు చేయిస్తామన్నారు. ఇంటి స్థలం లేనివారికి ప్రభుత్వ భూమిని కేటాయించి రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గ్రీన్‌ల్యాండ్స్‌ను కాపాడాలన్నారు.

గతంలో జిల్లాను నేనే తెచ్చానని కొంతమంది గొప్పలు చెప్పుకున్న నాయకులు కాని నేను మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును ఒప్పించి మెప్పించి జిల్లాను తేవడంలో ముఖ్య భూమిక పోషించానని తెలిపారు. గతంలో ఉన్న నాయకులు అభివృద్ధి ఇలా చేస్తే బాగుంటుందని చెబితే చెవిమీద పెనుపారినట్టు చేస్తూ మరోకటి చేసేవారని అందుకే మున్సిపాలిటి ఇలా తయారైందని అన్నారు. దీని వెనుక ఎవరు ఉన్నారోనని ప్రశ్నించారు. మున్సిపాలిటి పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు పూర్తిగా ఆక్రమణకు గురైయ్యాయని వాటికి కూడా మున్సిపాలిటి వారు నిర్మాణానికి ఎలా పర్మిషన్ ఇస్తారని అన్నారు. భూకబ్జాదారులు కొన్ని చెరువులను ఆక్రమించుకొని వెంచర్లు చేస్తుంటే మున్సిపాలిటి వారు ఎవిధంగా పర్మిషన్ ఇస్తారని మండిపడ్డారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలను పరిష్కరించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, వార్డు కౌన్సిలర్లు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, డిఈ ఉపేందర్, ఎఈలు, డియంసి విజయ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**-కళ్యాణలక్ష్మి, షాధీముభారక్ చెక్కుల పంపిణీ**

మహబూబాబాద్,జనవరి12,(ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలో పార్టీలకు అతీతంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం వారి పార్టీకి సంబంధించిన అనుచరులే అర్హులని చెప్పి ప్రభుత్వ పథకాలు అడజేశారని కాంగ్రెస్ పార్టీలో అలా ఉండదని పార్టీలకు అతీతంగా అందరికి సమానంగా ప్రభుత్వ పథకాలు అంద జేస్తామని అన్నారు. ఈ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాలకు పెద్దపీట వేస్తుంద న్నారు. అర్హులైన వారికి చెక్కులు రానియెడల వెంటనే ధరఖాస్తు చేసు కోవాలన్నారు. ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరుతుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు పోతురాజు, బుజ్జి వెంకన్న, భూక్య శ్రీను, వెన్నం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో భూ ఆక్రమణ దందావే!

**- అసైన్డ్ భూముల కబ్జా!?**

**- పరకాల పురపాలకంలో పాలకులతంతు!**

**- సర్వే నెంబర్ 18లో లీలలు**

ప్రభాతవార్త- పరకాల:

పరకాల పురపాలక పరిధిలోని విలీన గ్రామం రాజీపేట వద్ద నిరుపేదలకు సర్వే నెంబర్ 18లో అసైన్డ్ చేశారు. 1996లో అప్పటి తహసీల్దార్ రాజీపేట గ్రామంలో ఇండ్లు లేనివారి కోసం భూమిని కేటాయించారు. ఆ భూమి కోసం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ముందుండి పట్టాకాగితాలు పొంది తన వద్దనే ఉంచుకున్నాడు. లబ్ధిదారులకు పట్టా పత్రాలు ఇవ్వడానికి ఖర్చుల కింద డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా, అవి ఎక్కడికి పోతాయి. అనే ధీమాతో వారు నమ్మకుండిపోయారు. ఆ వ్యక్తి ఆకస్మాత్తుగా మృత్యువాత పడ్డాడు. దాంతో పట్టాదారులు ఆ కాగితాల కోసం ఆయన కూతురు వద్దకు వెళ్లగా, మీకు పట్టా లెక్కవి అంటూ సివంగి అవతారం ఎత్తింది. ఈ తతంగమంతా 2021 జూన్ 4న జరుగగా స్థానిక ఆరవ వార్డు కౌన్సిలర్ పరకాల పురపాలక కమీషనర్, జిల్లా కలెక్టర్, అప్పటి ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ నియంత్రణలు చేపట్టకపోవడంతో కౌన్సిలర్ తహసీల్దార్‌ను కలిసి సమస్య వివరించారు. నకిలీ పత్రాలతో ఇతర ప్రాంతాలకు చెందిన వారికి నోటరీ లాంటి పద్దతిలో లక్షలాది రూపాయలకు విక్రయించింది. విచారణకు వచ్చిన తహసీల్దార్ ఎదుటనే స్థానిక కౌన్సిలర్‌పై దాడి చేసిన మాయలాడి అని ఆరోపణ ఉన్నారు. లబ్ధిదారులు వెళ్లి అడిగితే తనపై ఆత్యాచారానికి పాల్పడ్డారని కేసు పెడతానని ఆ మాయలాడి బెది రించడం. ఇటీవల హైదరాబాద్‌లో లిఫ్ట్ అడిగి కారులో కూర్చొని బట్టలు చింపుకొని అత్యాచారానికి ఒడి గట్టారని బెదిరించి డబ్బులు లాగిన ఆ యువతి లాంటి ఉదాంతమిది.

**బీఆర్ఎస్ పాలనలోనే ఈ తంతు!**

ఈ తతంగమంతా బీఆర్ఎస్ పాలనలో జరగడం గమనార్హం. ఆ పార్టీకి పరకాల నియోజకవర్గంలో భూకబ్జాల చరిత్ర కలిగిన కితాబు కూడా ఉంది. అదే క్రమంలో నిరుపేదలకిచ్చిన భూమి అన్యాక్రాంతం అవుతుంటే ప్రధానంగా స్పందించాల్సింది. రెవిన్యూ శాఖ తదుపరి మున్సిపాలిటీ అధికారులు, అసైన్డ్ బూమి కాబట్టి ఎమ్మెల్యే కూడా అడ్డుకోవాల్సి ఉంది. దీంతో జిల్లా విచారణకు ఆదేశాలు జారీ చేసి చర్యలు తీసుకోవాల్సి ఉంటు ందని విజ్ఞులు చెబుతున్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా దండుకొని నిమ్మకుండి పోయారని బాధిత లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ప్రధాన సూత్రదారి, సెకండ్ ఎమ్మెల్యేగా ప్రసిద్దిగాంచిన వైస్ చైర్మన్ పాత్ర కీలకమని అంటున్నారు. దీంతో రెవెన్యూ అధికారులను, కమీషనర్‌ను కలుపుకొని ఈ భూ ఆక్రమణ దందాలో భాగస్వాములు అయ్యారని ఇక్కడ బహిరంగంగా చర్చించుకోవడం మొదలైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని వారికి నివేసన స్థలాలు అందించాలని గృహలోక్ష్మి పథకం గ్యారంటీ ఇబ్బంది ఇప్పటికే నివేసన స్థలాలు ఇచ్చిన వారికి పట్టాలు అందకుండా చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలకు గ్యారంటీ ఇస్తుందో మరి? పరకాల ఎమ్మెల్యే పరకాల వైపు ఒకసారి దృష్టిసారించాలి!

## కేయూ డిగ్రీ పీజీ సెమిస్టర్ పరీక్ష కేంద్రాల తనిఖీలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 12 (ప్రభాతవార్త :



కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ పీజీ సెమిస్టర్ పరీక్షా కేంద్రాలలో తనిఖీలు చేశారు. కేయూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వాగ్దేవి డిగ్రీ కళాశాల తని ఖీలలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణిలు ఆచార్య ఎస్.జ్యోతి, డాక్టర్ ఎం.తిరుమలదేవి పాల్గొన్నారు.

## నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**నగర మేయర్‌గుండు సుధారాణి**

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా మన పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అందులో భాగంగానే మొదటిగా మొదలయ్యే సంక్రాంతి పండుగ సంతోషాల నడుమ అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్స వాల మధ్య చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. నగర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## జాతరలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిళ్ల రవీందర్**

ఐనవోలు,జనవరి12,,(ప్రభాతవార్త

ఐలోని శ్రీమల్లికార్జునస్వామి జాతరలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పులిగిళ్ల రవీందర్ అన్నారు.మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభం కానున్న నేపథ్యంలో వరంగల్ ఈస్ట్ జోన్ పరిధికి సంబంధించిన పోలీసులు బందోబస్తు నిమిత్తం శుక్రవారం సాయంత్రం ఐనవోలుకు రాగా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరలో ఎలాంటి అవాంచ నీయ సంఘ టనకు తావు లేకుండా చూడాలని సూచించారు.



జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో మామునూర్ ఏసిపి చిర్ర సతీష్‌బాబు,పర్వతగిరి సీఐ అనుముల శ్రీనివాస్‌తో పాటు 10మంది సీఐలు,స్థానిక ఎస్సై గైకడి అనిల్‌కుమార్, 20మంది ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**కార్పొరేటర్ గందె కల్పన నవీన్**

పోచమ్మ మైదాన్, జనవరి 12, (ప్రభాతవార్త



సనాతన ధర్మాన్ని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో మన పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. నగర ప్రజలకు సంక్రాంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరం ప్రారంభంలో వచ్చే సంక్రాంతి పండుగ అనగానే పిండి వంటలు, భోగిమంటలు, రంగురంగుల ముగ్గులు, హరిదాసు పాటలు ప్రజల కొండంత సంతోషాల నడుమ సంక్రాంతి జరుపుకుంటారని అన్నారు. ప్రజలందరూ ఆనందోత్స వాల మధ్య భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# యువత స్వామి వివేకనందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

**కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ**



ప్రభాతవార్త, వరంగల్ : యువత స్వామి వివేకనందుడిని స్ఫూర్తిగా తీసు కోవాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ పిలుపు నిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ ఎల్బీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకనందుడి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈసం నారాయణ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి మూల స్థంభలాంటి యువతరంలో స్ఫూర్తి నింపేందుకు స్వామి వివేకనందుడు అనేక రకాలైన ఉత్తేజ ప్రసంగాలు చేశారని కొనియాడారు. ఎల్బీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్‌రావు మాట్లాడుతూ స్వామి వివేక నందుడు యువతకు స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు పలువురి అలరించాయి. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎ.రఘుదేవేందర్ రెడ్డి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్‌గౌడ్, అధ్యాపకులు మాధురి, సుచిత్ర, సుజాత, రాణి, సునిత, అఫ్జల్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**ఘనంగా వివేకానంద 161 జయంతి వేడుకలు**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త, నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్





భాషా అన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద 161 జయంతిని పురస్కరించుకుని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో వరంగల్ మహానగరం పాపయ్య పేట చమన్‌లోని వివేకానంద భారీ కాంస్య విగ్రహానికి బల్దియా కమిషనర్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గాల్లో పయనించకుండా వివేకానంద అడుగు జాడల్లో నడవాలని, ఆయన స్ఫూర్తితో అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. యువతీ, యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, మాజీ మేయర్ గుండా ప్రకాశరావు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రామా తేజస్విని శిరీష్, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు,



ఏనుగుల రాకేష్ రెడ్డి, రత్నం సతీష్‌షా, మడూరి వేదప్రకాశ్, గుముడవెల్లి సత్యనారాయణ తదితరులు వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళ్లర్పించారు. కీర్తిశేషులు రాయభారపు వెంకటేశ్వర్లు స్మారకార్థం ఆయన కుమారులు వినోద్, దయానంద్ శ్రీరాం శివాజీ, జట్లింగ్ ఎల్లోసా, రమేష్, దివ్వెల పూర్ణ, శ్రీనివాసరెడ్డి, అజీమ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడడంలో పండుగలదే ప్రముఖ పాత్ర

**ప్రజలందరికీ సంతోషాల సంక్రాంతి శుభాకాంక్షలు**
**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**జిడబ్ల్యుఎంసి కార్యాలయంలో ముగ్గుల పోటీలు**



పోచమ్మ మైదాన్, జనవరి 12, (ప్రభాతవార్త

సనాతన ధర్మాన్ని కాపాడడంలో పండుగలదే ప్రముఖ పాత్ర అని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఆర్‌పిలు, టిఎల్ఎఫ్‌లకు బల్దియా సౌజన్యంతో మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేవి రంగవల్లులని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సావాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ సంక్రాంతి శుభా కాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల నిర్వహణ నేపథ్యంలో ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించడం జరుగుతుందని, వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్‌రషీద్, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, జెపిఓ సరిత, టిపిఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్, టిఎంసి రమేష్, సిఓలు సిబ్బంది, పాల్గొన్నారు.

# గుబులు పుట్టిస్తున్న గుంతలు

**-అధ్వాన్నంగా 353సి జాతీయ రహదారి**
**-అదుపు తప్పుతున్న వాహనాలు**
**-ప్రమాదాలు భారిన పడుతున్న ప్రయాణికులు**



ప్రభాతవార్త- పరకాల:

353సీ నంబర్ జాతీయ రహదారి పూర్తిగా గుంతలమయమైంది. దీంతో రహదారిపై వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గూడెప్పాడు నుంచి పరకాల శివారులోని భూపాలపల్లి జిల్లా సరిహద్దు చెన్నాపూర్ వరకు హైవేలు పలుచోట్ల రోడ్డు కోతకు గురై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతలు వాహనాలు దగ్గరకు వచ్చేవి కనిపించకపోవడంతో అకస్మాత్తుగా తప్పించే క్రమంలో ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాత్రి పూట పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రోడ్డు కోతకు గురైనట్లు ఉండే గుంతలలో ద్విచక్ర వాహానాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. కామారెడ్డి పల్లిలోని బస్టాప్ సమీపంలో లలిత కన్వేన్షన్ హాల్ దగ్గర రోడ్డుపై ఏర్పడిన గుంతలు వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.

**నిత్యం ఏదో ఓ చోట ప్రమాదం....**

లలిత కన్వేన్షన్ వద్ద ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. పెట్రోల్ బంక్ నుంచి రోడ్డు వంపుగా ఉండడంతో వాహనాలు వేగంగా వెళ్తుంటాయి. ఈ క్రమంలో రోడ్డుపై కోసుకుపోయి ఉన్నట్లు ఉండే గుంతలు కనిపించక వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఈ గుంతలలో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం చోటుచేసుకుంటూనే ఉంది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారులు స్పందించి హైవేపై గుంతలకు మరమ్మత్తులు చేపట్టాలని వాహన దారులు కోరుతున్నారు.

## వరంగల్ వార్త

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

**మంత్రి కొండా సురేఖ**



ప్రభాతవార్త, వరంగల్ :

నిత్య జీవితంలో ప్రతీ ఒక్కరు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించాలని రాష్ట్ర అటవీ పర్యావరణం, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు. భవిష్యత్ తరాలను నివాస యోగ్యమైన పరిసరాలను అందించటం మన అందరి బాధ్యత అన్నారు. ఈ మేరకు మంత్రి గురువారం వీడియో సందేశాన్ని విడుదల చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలని కోరారు. తన సెక్రటేరియట్ కార్యాలయంలో పాటు, నివాసంలోనూ వీలైనంతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు నిర్ణయించామని తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్స్ కు బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని సూచించారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ పరామర్శ, ఆర్థిక సాయం

నడికూడ,(ప్రభాతవార్త):



నడికూడ మండల కేంద్రంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన జంగిలి సారమ్మ మృత దేహాన్ని గ్రామ సర్పంచ్ ఊర రవిందర్‌రావు సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ వెంట నెరవుగొమ్ముల ప్రభాకం రావు, తదితరులు ఉన్నారు.

# జాతర పనులు పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ జాతర పనులను హనుమకొండ అదనపు జిల్లా కలెక్టర్ రాధిక గుప్తా పర్యవేక్షించారు. శుక్రవారం సంక్రాంతి పర్వదినాన జరిగే కొత్త కొండ జాతరలో భక్తుల సౌకర్యార్థం నీటి సరఫరా శానిటేషన్ ఆరోగ్య కేంద్రాలు మిస్సింగ్ డేస్కులు భక్తులకు అసౌకర్యాలు కలిగించకుండా అందుబాటులో అధికారులందరూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎల్.రమేష్, ఎంపీడీఓ భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీఓ నాగరాజు, ఈవో కిషన్ రావు, వంగర ఎస్సై వెంకటేశ్వర్లు, అర్చకులు, ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## దివ్యాంగుల క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్

*పాలకుర్తి, జనవరి 12 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సమితి టీఆర్డీఎస్ 2024క్యాలెండర్‌ను తహసీల్దార్ టి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో టీఆర్డీఎస్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దావలు సత్యనారాయణ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ దామెర రమేష్, దీకొండ నరేష్, నక్రీర మల్లేశ్, మంద ఎల్లయ్య, చారబుడ్ల సురేష్‌రెడ్డి, కున్సత్ రెడ్యానాయక్, షీల అంజయ్య, గుగులోతు శ్రీనివాస్, మద్దికుంట్ల స్వామి, గుమ్మడిరాజు మధు, చిట్యాల సంధ్య, రాజు పాల్గొన్నారు.

## 14న శ్రీ గోదాదేవి కళ్యాణం

*పాలకుర్తి, జనవరి 12 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 14న ఆదివారం ఉదయం 11.30గంటలకు శ్రీ రంగనాయక గోదాదేవి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆమె కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

*రఘునాథపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త) :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుకోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రావర్తి రాజు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రావర్తిరాజు మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా ఆందోళనలు, పోరాటాలు చేపట్టాలని తెలిపారు. అనునిత్యంప్రజలకోసం పోరాడే సీపీఎంను మండలంలో మరింత పటిష్టం చేసేందుకు అభివృద్ధికి తోడ్పడేలా పార్టీ గ్రామస్థాయి నాయకత్వం సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, కడారి ఆంజనేయులు, రవి పాల్గొన్నారు.




# మత్తుపదార్థాలపై ఉక్కుపాదం మోపుతాం

**- గంజాయి అరికట్టడంలో ప్రజలు బాధ్యత వహించాలి**

**-సీఐ విశ్వేశ్వర్**

*పాలకుర్తి, జనవరి 12 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతామని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్ అన్నారు. మండలకేంద్రంలోని పాన్‌షాప్, కిరాణం, బేకరిషాపులలో తన సిబ్బందితోకలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపి పాలకుర్తిలో గంజాయి, గుడుంబా, గుట్కారహిత నియోజకవర్గంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి వినియోగిస్తున్న వారిపై ఉత్పత్తి, సరఫరా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, విచారణ దర్యాప్తులో ఉన్న కేసులను త్వరగా ఛేదించాలన్నారు. మత్తుపదార్థాల సరఫరా, ఉత్పత్తి వినియోగంపై పోలీసు సిబ్బంది నిఘా ఉంచి సంబంధీకులపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తు వ్యసనాలకు బానిసై అనారోగ్యం బారిన పడడమే కాకుండా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారన్నారు. గ్రామ పోలీస్ అధికారులు తమ గ్రామాలకు కేటాయించిన గ్రామాలు, పట్టణాలలో ఇండ్లదగ్గర పంట పొలాల్లో గంజాయి మొక్కలు దొరికినా సంబంధీకులపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి, గుట్కా, గుడుంబా సమూలంగా అరికట్టడంలో ప్రజలు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. గంజాయిని అరికట్టడంలో కృషిచేసిన పోలీసు అధికారులకు ప్రత్యేక రివార్డు అందచేస్తామని తెలిపారు. గంజాయిరహిత పోలీస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు కంకణబద్దులమై ఉంటామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు తాళ్ల శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తిసాగులో ఎక్కువ దిగుబడి

*తరిగొప్పుల, జనవరి 12 (ప్రభాతవార్త) :*



అధిక సాంద్రత పత్తిసాగు అవగాహన క్షేత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా శాస్త్రవేత్తలచే మండలకేంద్రంలోని బోజ్యాతండా గ్రామపంచాయతీ రైతు జులాల్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా యాదాద్రి జిల్లా ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ రైతులు పత్తిసాగు అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసి ఎక్కువ దిగుబడి పొందాలని, ఈ పద్ధతిన పండించిన రైతులకు కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ ద్వారా పెట్టుబడి రాయితీ కింద ఎకరా 6నుంచి 8వేల వరకు తమ బ్యాంకు ఖాతాలో నగదు బదిలీ రూపంలో జమ అవుతుందన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ మొక్కకు మొక్కకు 15సెంటీమీటర్లు సాలుకు మూడు ఫీట్ల దూరంతో పత్తిపంట సాగుచేస్తే 9నుంచి 13క్వింటాళ్ల అధిక దిగుబడి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వేణు, నిహారిక, సుమలత, గ్రామసర్పంచ్ తిరుపతినాయక్, దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధి పరుశరాములు, రజని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మతల్లి దేవస్థానంలో వేలంపాట ద్వారా రూ.1.30లక్షల ఆదాయం

*పాలకుర్తి, జనవరి 12 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం బహిరంగ వేలం పాటవేశారు. కొబ్బరి కాయలు అమ్ముకునేందుకు వేలం పాట ద్వారా బత్తిని మదన్‌మోహన్ రూ.80 వేలకు దక్కించుకున్నారు. బమ్మెర రగామ దర్శనం టికెట్ వేలం పాట ద్వారా రాసాల రాజు రూ.25వేలు, 2, 3, 4, 6వీలర్ పార్కింగ్‌కు వేలం పాట ద్వారా నునావత్ చలపతి రూ.12,500లకు దక్కించుకోగా, ఎల్లమ్మగడ్డ తండా వద్ద దుకాణాలు పెట్టుకునేందుకు స్థలం కేటాయించడం కోసం వేలం పాటద్వారా కుంట శ్రీనివాస్ రూ.9,500లకు దక్కించుకోగా, లడ్డూ, పులిహోర ప్రసాదం విక్రయం వేలం పాట ద్వారా పెద్దూరి సందీప్ రూ.3,016లకు దక్కించుకున్నారు. మొత్తం వేలం పాట ద్వారా ఆలయానికి రూ.1,30లక్షల ఆదాయం వచ్చింది. కాగా, సోమవారం సాయంత్రం 4గంటలకు బండ్లు తిరుగుట, మంగళవారం 4గంటలకు బోనాలు పట్నాలు ఉంటాయని తెలిపారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

*జనగామ టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త) :*

జనగామ పట్టణంలోని ఇంటి యజమానులు, వ్యాపారస్తులు, ఇంటిపన్నులు, ట్రేడ్‌లైసెన్స్‌లు, అడ్వర్టయిజ్‌మెంట్ చార్జీలు చెల్లించి సహకరించాలని జనగామ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24సంవత్సరాంతము అవుతున్నందున అందరు తమ ఇంటిపన్నులు, ట్రేడ్‌లైసెన్సులు, ప్రకటన బిల్లులు, ఇతరత్ర బకాయి బిల్లులు ఏడురోజులలో చెల్లించాలని లేనియెడల మున్సిపల్ చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. అదేవిధంగా నూతనంగా ప్రారంభించిన వ్యాపారులు తప్పనిసరిగా ముందుగానే ట్రేడ్‌లైసెన్స్ తీసుకుని వ్యాపారం చేయాలని, లేనియెడల అధికారులు సందర్శించిన సమయంలో లైసెన్స్‌లేని దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని, అడ్వర్టయిజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసిన వ్యాపారులు గడువు ముగియక ముందుగానే రెన్యువల్ చేసుకోవాలన్నారు. పట్టణంలో ఉత్తమ పారిశుధ్యనిర్వహణ, సిబ్బంది జీతభత్యాలు చెల్లించుటకు, కరెంటుబిల్లులు సకాలంలో చెల్లించేందుకు గాను సకాలంలో బిల్లులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## యువత స్వామివివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

*జనగామ టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త) :*



యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని నిరంతర కృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మెప్మా పీడీ హర్షవర్దన్ సూచించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనురాధ పర్యవేక్షణలో స్వామివివేకానందుని జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెప్మా పీడీ హర్షవర్దన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వివేకానంద జీవితాన్ని వివరించారు. యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని నిరంతర కృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. యువతలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని, తాత్వికతను స్వామివివేకానంద లా ప్రపంచానికి చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివివేకనంద జయంతి వేడుకలు







**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**

ఆధ్యాత్మిక నాయకుడు, సంఘ సంస్కర్త, అతని ఉపన్యాసాలు, రచనలు, లేఖలు, కవితలు, ఆలోచనలతో భారతదేశంలోని యువ తను మాత్రమే కాకుండా మొత్తం ప్రపంచాన్ని కూడా ప్రేరేపించిన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువ దివస్ కార్యక్రమాన్ని బిజెపి నర్సంపేట పార్టీ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్ మాట్లాడుతూ హిందు మతం గురించి పాశ్చాత్య ప్రపంచానికి జ్ఞానోదయం చేసిన ఘనత పొందిన ప్రభావవంతమైన వ్యక్తి అని. ఎల్లప్పుడు వ్యక్తిత్వాల కంటే సార్వత్రిక సూత్రాలను భోదించడంపై దృష్టి పెట్టే వారన్నారు. విపరీతమైన తెలివితేటలుండేవని వారి అద్వితీయమైన రచనలు ఎల్లప్పుడు మనకు జ్ఞానోదయం, మేల్కొలుపు కావాలని వారు ఒక ఆధ్యాత్మిక నాయకుడు, సంఘ సంస్కర్త అని విశ్వంలో అన్ని శక్తులు ఇప్పటికే మనవి. మన కళ్ల ముందు చేతులు పెట్టుకొని చీకటిగా ఉందని ఏడుస్తున్నాం. అని ఆయన మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయులు, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, కందగట్ల నాగరాజు, బిజెవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల ప్రవీణ్‌కుమార్, ఠాకూర్ విజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో....**

యువజన సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజుయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా వన ప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకనంద స్ఫూర్తితో స్వామి వివేకానంద జీవిత చరిత్రను యువత గడప గడపకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ప్రముఖులు గిరగాని సుదర్శన్‌గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, దళిత రత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప మాదిగ, ఎర్రబోయిన రాజశేఖర్, పాక ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బిట్స్ కళాశాలలో...**

స్వామివివేకనంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్)లో నెహ్రూ యువకేంద్ర సంఘటన్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. అలాగే నాసిక్‌లో జరుగుతున్న యూత్ ఫెస్టివల్‌లో ప్రధాని నరేంద్రమోడి పాల్గొని కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షిస్తూ ప్రధాని నరేంద్రమోడి సందేశాన్ని విన్నారు. తదనంతరం ఈ నెల 17 వరకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వహించే నేషనల్ రోడ్ సేఫ్టీ వీక్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ప్రిన్సిపాల్ వీఎస్. హరిహరన్, శ్యామ్‌సుందర్, సంపత్, భానురేఖ, ప్రొ.డా.వి.నారాయణ, ఫణీంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పావనికుమారి, ఎన్‌వైకేఎస్ నర్సంపేట యూత్ వాలంటీర్ పురుషోత్తం యాదవ్‌లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

**ఖానాపురంలో..**

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ధర్మరావుపేటలోని శ్రీచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీస్వామివివేకనంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ ఎంపిటిసితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలలో శ్రీచైతన్య యూత్ అసోసియేషన్ ఎప్పుడు ముందు ఉంటుంది అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి మంచి కార్యక్రమాలు చేయుటకు మా సంఘం ఎప్పుడు గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చేవెళ్ల రాజశేఖర్, తోట రవి, ఒడపల్లి సునీల్, జంగిలి చంద్రమౌళి, అనుముల దామోదర్, సింగిరెడ్డి విజేందర్, ఎంపిటిసి బల్గూరి విజాకరరావు వెన్ను పూర్ణచందర్, కత్తుల వెంకటేశ్వరరావు మేకల కుమారస్వామి, బైరగోని సుధాకర్, కుసా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

ప్రపంచ మేధావి భారతీయ తత్వవేత్త స్వామివివేకనంద జయంతి వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో వివేకనంద విగ్రహానికి ఆయా సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, యువత పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు నేటి యువత స్వామివివేకనందను ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు, పార్టీలనాయకులు యువత పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

యువత స్వామివివేకనందున్ని ఆదర్శంగా తీసుకోవాలని వివేకనంద గ్రాడ్యూయేట్ అసోసియేషన్ అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పెంచాల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్వామివివేకనందుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివివేకనంద జీవిత చరిత్ర మనందరికి ఆదర్శనీయమన్నారు. మహానుభావుని జయంతిని నేషనల్ యూత్ డేగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి తరగతిలో జీవిత చరిత్రను వివిధ భాగాలుగా పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. యువత సన్మార్గంలో ప్రయణించి గ్రామాలకు దేశానికి సేవ చేసేవిధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రుద్ర రాజేష్, ఉపాధ్యక్షులు చొప్పరి శోభన్, మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్, బొటికె సంజీవ, రవి, చెన్నమల్లు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## రామనామ జపం పరమ పావనం

**-నేటి సమాజానికి ఆదర్శం శ్రీరామచరితం**



**నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త**

రామనామ జపం పరమపావనం, నేటి సమాజానికి ఆదర్శం శ్రీరామ చరితమని స్థానిక రామాలయ, రాజరాజేశ్వరస్వామి దేవస్థాన అర్చకులు కొండా కృష్ణస్వామి, శ్రీనివాసశర్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వందల సంఖ్యల రామభక్తులతో సీతారామచంద్ర శోభ యాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా సాగింది. అయోధ్య, రామమందిర తీర్థట్రస్ట్ నుండి వచ్చిన శ్రీరామ అక్షితల గ్రామంలో వితరణ కార్యక్ర మంలో భాగంగా శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి రామభక్తులు వెళ్లి శ్రీరామ అక్షితలను వితరణ చేశారు. మండల కేంద్రంతో పాటు లెంకాలపల్లి, కొండాపూర్, ధర్మరావుపల్లి గ్రామాలలో శ్రీరామ శోభయాత్ర నిర్వహించడంతో పాటు శ్రీరామఅక్షితలను భక్తి శ్రద్ధలతో గ్రామంలో వితరణ చేశారు. ఈ వితరణ కార్యక్రమంలో రామనామజపం, శ్రీరామమూలమంత్రం, భజన సంకీర్తనలు, డప్పుచప్పుళ్ల, కోలాటాలతో పాటు శ్రీరామ అంజనేయస్వామి జెండాలతో కాశాయ వర్ణం సంతరించుకునేవిధంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ శ్రీసీతారామచంద్రస్వామి ఆశిస్సులతో ప్రతి గ్రామం, పట్టణం, దేశం, పాడిపంటలు వ్యాపారాభివృద్ధి ఆయా రంగాలలో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, తీర్థట్రస్ట్ అక్షితల వితరణ బాధ్యులు, ఆయా గ్రామాల పెద్దలు, రామభక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే దొంతి

**-మేడారం జాతరపై కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**


**-వన దేవతలకు పూజలు నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**నల్లబెల్లి, జనవరి 12, ప్రభాతవార్త**

జాతర పనులనులో అధికారులు ముందస్తుగా సమన్వయంతో పనిచేసి మద్దిమేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. ముందుగా సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శనం చేసుకున్నారు. అనంతరం జాతర పనులను నిర్వహించేందుకు అధికారులను సమన్వయం చేస్తూ జాతర సమయంలో ఏర్పడే సమస్యలు, చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీటి పారుదల పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సమస్యలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, పోలీసు అధికారులు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అందుకు అయ్యే కొన్ని ఖర్చులకు నిధులను కలెక్టర్ ప్రావీణ్య ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్, ఆర్డీవో కృష్ణవేణి, ఏసీపీ తిరుమల్, దుగ్గొండి గ్రామీణ సిఐ కిషన్, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్, ఆరోగ్యశాఖ, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి రైతులను ఆదుకోవాలి



**దుగ్గొండి, జనవరి 12, ప్రభాతవార్త**

ఆరుకాలం కష్టపడి పండించిన పంట లకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటకూరి రాజు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్చి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చిపంటలు సాగు చేసిన రైతులు మిర్చి తోటలకు తెగుళ్ల సోకి చేతికందే పంట నేలవాలడంతో లబోదిబోమంటున్నారు. ఎకరాకు 60వేల నుండి 70 వేల వరకు పెట్టుబడి పెడుతున్నారన్నారు. మిర్చి పంటకు నల్లతామెర ఎర్రనల్లి, పండు ఆకు పసుపు, పచ్చఆకులు రావడంతో పంటలు పూర్తిగా కాతా, పూత లేకుండా మిర్చి తోటలు ఎదుగుదల లేకుండా పోతున్నాయన్నారు. వ్యవసాయ అధికారులు పూర్తి స్థాయిలో నష్టపోయిన రైతులను సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. ఎకరాకు ఒక లక్ష నష్టపరిహారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో దొనపాటి జనార్ధన్‌రెడ్డి, ఎలకంటి కుమారస్వామి, బీరం ప్రభాకర్‌రెడ్డి, తోటకూరి సదయ్య, గిన్నె భాస్కర్, అనుమాండ్ల సమ్మిరెడ్డి, తోటకూరి ఐలయ్య, కడారి అశోక్, మేక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నర్సంపేట, జనవరి 12, ప్రభాతవార్త**



ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎఫ్‌డీఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం ఏఐఎఫ్‌డీఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లను బకాయిలను విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహాలలో మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల చేయాలని సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కొరకు యూనివర్సిటీలకు అధిక గ్రాంట్ మంజూరు చేసి ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధికి బలోపేతం చేయాలని అన్నారు. తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ నాయకులు రాకేష్, హరినాథ్, శివకుమార్, బన్నీ, హర్షిత్, విజయ్‌కుమార్, అనిల్, ఉషా, కిరణ్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సర్వసభ్య సమావేశాల్లో జిల్లా అధికారులు కూడా హాజరు కావాలి

-కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్‌లని సమావేశాలను దుమ్మకొట్టొద్దు

-మండలంలో భూసమస్యలు లేకుండా చూడాలి..

-అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

-గణపురం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తా..

-ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించాలి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం, జనవరి 12 (ప్రభాతవార్త)



మండలంలో 3నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశాలలో జిల్లా అధికారులు కూడా హాజరై ప్రజాసమస్యలు పరిష్కరించేలా చూడాలని, కలెక్టర్ కార్యాలయంలో సమావేశాలు అని తప్పుడు మాటలు చెప్పి సమావేశాలకు దుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి కావాటి రజిత ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అన్ని శాఖల అధికారులతో మండలంలో ఉన్నటువంటి సమస్యలపై కావలసిన అభివృద్ధి పనులపై మాట్లాడారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు రాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసమావేశంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పీటీసీ గండ్ర పద్మ-సత్యనారాయణ రావు, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఎంపిడిఓ అరుంధతి, తాసీల్దార్ మురళీధర్ రావు, ఎంపిటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, పొన్నగంటి సుధర్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, పిఏసిఎస్ ఛైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, జిల్లా వ్యవసాయ కమిటీ ఛైర్మన్ పొలసాని లక్ష్మీనరసింహా రావు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పల శరణు ఘోషలతో మార్మోగిన రామాలయం

-ఇరుముడులతో శబరిమలైకి బయల్దేరిన భక్తులు

గణపురం, జనవరి 12 (ప్రభాతవార్త)



మండలకేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులను కట్టుకొని శబరిమలై తరలి వెళ్లారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషలతో మార్మోగిపోయింది. కరుణాకర్ గురుస్వామి చేతుల మీదుగా 12మంది అయ్యప్ప మాలధారణ భక్తులు ఇరుముడులను కట్టుకున్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాలాధారణ భక్తుల కుటుంబ సభ్యులు వీడ్కోలు పలకగా ఊరేగింపుగా శబరిమలై తరలి వెళ్లారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయుల పాత్ర గొప్పది..

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-'వార్త' దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గణపురం, జనవరి 12 (ప్రభాతవార్త)



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయుల పాత్ర గొప్పదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 'వార్త' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అక్రమాలకు పాల్పడే వారిని గుర్తించి, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో తహశీల్దార్ మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్ కో-ఆప్షన్ సభ్యులు చోటేమియా, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పొట్ల నగేష్, బుద్ధారం సర్పంచ్ గండ్ర ఆగమారావు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, నాయకులు కావాటి రవీందర్, ఒద్దుల అశోక్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనసూయమ్మ మృతిపట్ల నివాళులు

దేవరుప్పుల, జనవరి 12 (ప్రభాతవార్త) :

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ పాత్రికేయులు ఈటూరి విజయ్‌కుమార్ తల్లి అనసూయమ్మ శుక్రవారం మరణించగా ఆమె భౌతికకాయాన్ని దేవరుప్పుల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి చింతరవి, ఆదికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, నక్కరమేష్, కొత్త జలేందర్‌రెడ్డి, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, తోటకూరి దర్శరథ కారుపోతుల భిక్షపతి, సుందర్, సోమయ్య, పెద్దారెడ్డి, నర్సింహులు, వెంకన్న, లీనాతదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేగొండ, జనవరి 12 (ప్రభాతవార్త)



భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని జగ్గయ్యపేట, నాగుర్లపల్లి గ్రామాలలో ఐటీవల నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గూడేపల్లి గ్రామంలో కల్చరల్ హాల్ కంపౌండ్‌వాల్‌కు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో జగ్గయ్యపేట, నాగుర్లపల్లి, గూడేపల్లి సర్పంచ్‌లు పాతపెల్లి సంతోష్, కుంట తిరుపతి, లింగంపల్లి ప్రసాదరావు, ఎంపిటీసీలు దుగ్యాల సునీత-రాజేశ్వరరావు, ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపిపి పున్నం లక్ష్మీ, డిపిఓ ఆశాలత, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, ఎంపిడిఓ సురేందర్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దిలీప్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్, ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, లీగల్‌సెల్ జిల్లా నాయకులు బొట్ల తామస్, నాయకులు పుల్లూరి బాబురావు, పొనగంటి బ్రహ్మం ఒడ్డేల రాజు, పత్తి ప్రభాకర్, సూరం వీరేందర్, పట్టెం శంకర్, బోయిన్ వినోద్, బండారి దేవేందర్, వావిలాల రమేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

రేగొండ, జనవరి 12 (ప్రభాతవార్త)

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్య రామాలయంలో పూజలు చేయబడిన తలంబ్రాలతో సంకీర్తన నిర్వహించారు. శ్రీరాముల వారి యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలంటూ రేగొండ గడిపల్లి రావులపల్లి గ్రామాలలో వాడవాడలా ఊరేగింపు నిర్వహించారు. అయోధ్య రామయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో తలంబ్రాలను పంపిణీచేశారు. సర్పంచ్ ఏడునూతల నిశీధర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గండి తిరుపతి, ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామల సురేందర్ రెడ్డి, పట్టాభి రామాలయ ఛైర్మన్ గన్‌రెడ్డి లింగారెడ్డి, వేణుగోపాల స్వామి, ఆలయ ఛైర్మన్ ఏనుగు లంబగారెడ్డి, గౌడ కుల సంఘ పెద్దమనిషి మాడగాని శంకర్, వార్డు సభ్యులు తూర్పాటి మల్లేష్, ఏనుగు రవీందర్, గన్‌రెడ్డి రజనీకర్ రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, సామల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రవి హైబ్రిడ్ సీడ్స్‌తో అత్యధిక దిగుబడి

చిట్యాల, జనవరి 12 (ప్రభాతవార్త)



రవి హైబ్రిడన సీడ్స్‌తో మిరప పంటలు అత్యధిక దిగుబడి వస్తుందని రవి హైబ్రిడ్ సీడ్స్ ఉత్తర తెలంగాణ రీజినల్ మేనేజర్ కట్ల శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ లింగమూర్తిలు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన రైతు వీరవేని గణేష్ యొక్క మిరప తోటలో క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కంపనీ ప్రతినిధులు రైతులతో మాట్లాడారు. రవి సీడ్స్ వారి ఆర్‌హెచ్ఎస్-40 కడ్డీ బ్యాడిగ మిరప రకము రైతులను లాభాల బాటలో ఉంచేలా తోడ్పడుతుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక శక్తితో పాటు తెగుళ్లను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం రవి సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత అని తెలిపారు. ఈ రకం మిరప తోటలు ఏపుగా పెరిగి కాయరంగు, పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకేవిధంగా ఉంటుందని పేర్కొన్నారు. రాయ పరిమాణంతో పాటు గింజలు ఎక్కువగా ఉండటం వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుందని, నాణ్యమైన విత్తనాలు అందించడలం రవి సీడ్స్ సంస్థ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి చిట్యాల శ్రీ భవాని ట్రేడర్స్ డిస్ట్రిబ్యూటర్ జిన్నే వేణు, రవి సీడ్స్ కంపెనీ సేల్స్ ఆఫీసర్లు కొల్లూరి చందు, నునవత్ రాజు, నవాబ్‌పేట, భావుసింగ్‌పల్లి, సిఅర్‌పల్లి, జడలపేట, చిట్యాల గ్రామాలకు చెందిన దాదాపు 200మంది రైతులు పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లిలో అయోధ్య శ్రీరాముని అక్షింతల వితరణ

కోరుట్ల రూరల్, (ప్రభాతవార్త):

మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను వితరణ చేశారు. ఈ మేరకు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్షింతలను స్వీకరించారు. ఈ నెల 22న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతుందని. ప్రాతిష్ఠ రోజన తలమీద చల్లుకోని భగవంతుని ఆశీర్వాదం పొందాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దుంపల నర్సు రాజనర్సయ్య, ఆలయ పూజరి కొండూరు వెంకటి, ప్రశాంత్, నరేష్, పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



మహబూబాబాద్,జనవరి12,ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా పిఆర్‌టియు క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యతలో మహబూబాబాద్ జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలన్నారు. ఉపాధ్యాయులు గురుతరాబాధ్యతగా భావించి సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. రాబోయే పదోవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అనంతరం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను సంక్రాంతి కానుకగా ప్రకటించాలన్నారు. ఆగిపోయిన పదోన్నతులు, బదిలీలు, 317జీవో వలన ఉపాధ్యాయులకు కలిగిన నష్టాలను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, భూక్య రాంజీనాయక్, మురళీధర్‌స్వామి, రామ్మూర్తి, గీత, సుజాత, సునిత, పూర్ణచందర్, హల్యానాయక్, శ్యామలదేవి, శేఖర్, శంకర్, చిట్టిబాబు, రవీందర్, నాదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



మహబూబాబాద్‌నెహ్రుసెంటర్,జనవరి12,ప్రభాతవార్త
ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉమ దంపతులు కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి ఎమ్మెల్యే సతీమణి ఉమ ఎమ్మెల్యేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో కీలకభూమిక పోషించి పార్టీ విజయానికి కారకురాలైన ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తేవడంలో ప్రియాంకగాంధీ కీలకంగా మారనున్నారన్నారు. దేశంకోసం త్యాగం చేసిన కుటుంబం కావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో దేశ ప్రజల తలరాతను మార్చే నాయకురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పద్మం ప్రవీణ్‌కుమార్, సురేష్‌నాయుడు, అల్లం నాగేశ్వర్‌రావు, పుప్పాల కమలేందర్, నరేష్‌రెడ్డి, నాజర్, రాజేష్‌నాయక్, నరేష్‌నాయక్, పవన్‌నాయక్, రాజేష్, శ్యాం, గనెశ్యామ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



కురవి,జనవరి12,ప్రభాతవార్త
భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంస్థ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, మండల కన్వీనర్ పొతుగంటి మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు తాడబోయిన శ్రీశైలం, సుధాకర్, కోటేష్, షేక్ ఉస్మాన్, మాద మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రునాయక్‌కే పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

కురవి,జనవరి12,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాలోతు నెహ్రునాయక్‌కే మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుగులోతు నవీన్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు చేసి పార్టీని డోర్నకల్ నియోజకవర్గంలో బ్రతికించి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక భూమిక పోషించారన్నారు. నెహ్రునాయక్ ప్రజల మనిషి అని రాబోయే ఎన్నికల్లో టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా కూడారై మహోత్సవం

గార్ల, జనవరి12 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనా రాయణ స్వామి దేవాలయంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి, గోదాదేవి అమ్మవార్లకు భక్తులచే కూడారై మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా ప్రతియేటా ఆనవాయితీ ప్రకారం శుక్రవారం ఉదయం వంశపారంపర్య అర్చకులు కాందూరి లక్ష్మీనారాయణ చారీలు స్వామివారికి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం జరిపించి, పట్టు వస్త్రాలు సమర్పించి గజమాలలతో అలంకరించారు. భూ, నీళా, సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామికి స్థానిక భక్తులు ప్రముఖులు వొబిలిశెట్టి కృష్ణ వాసవి దంపతులు సుమారు 15వేల రూపాయల విలువ చేసే సింహాసనాన్ని చేయించి స్వామివారలకు సమర్పించారు. మేళతాళాలు నడుమ వేదమంత్రోచ్ఛరణాలతో భక్తుల జయ జయ ధ్వానాలతో పూజామండపంలో భక్తుడు సమర్పించిన సంహాసనం వేంచేపుచేశారు. ఈసందర్భంగా దంపతులు పూజలో కూర్చోగా అర్చకులు వేదమంత్రోచ్ఛరణాలతో స్వామివారికి, అమ్మవారలకు లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీఅష్టోత్తర, గోదా అష్టోత్తర శతనామార్చనాలు చేసి శ్రీ కారంలో 108 గంగాళములు ఉంచారు. వాటిలో దివ్య పాయసాన్ని ఉంచి అమ్మవారికి, స్వామివారికి నైవేద్యం ఉంచారు. మంగళ శాసన ఒచే ఈనాటి అనుపాశురాన్ని భక్తులందరిచే పాడించి పాశుర విశిష్టతను వివరించారు. దివ్య పాయసాన్ని భక్తులు గోవింద నామస్మరణాలతో స్వీకరించారు. ఈకార్యక్రమంలో భక్తులు వొబిలిశెట్టి కృష్ణ వాసవి దంపతులు, కాందూరి లక్ష్మీ, అధికసంఖ్యలో మహిళా భక్తులు తదితరులున్నారు.

## గ్రామాలలో ఇంటింటీకి శ్రీరామమంధిర కలశం అక్షితలు

గార్ల, జనవరి12 ప్రభాతవార్త:
అయోధ్య రామమంధిర ప్రాణప్రతిష్ట కమిటి నుండి వచ్చిన కలశం అక్షింతలను మండలంలోని వివిధ గ్రామపంచాయితీ గ్రామాలలో శుక్రవారం ఆయా గ్రామాలలోని శ్రీరామచంద్రస్వామి భక్తులు, ప్రముఖులు ఇంటింటికి పంపిణి చేశారు. అయోధ్యలోని రామమంధిరంలోని ప్రాణప్రతిష్ట అయోధ్య రామమంధిరం ప్రాణప్రతిష్ట కమిటి నుండి వచ్చిన కలశం అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో భద్రపరిచి మండల కేంద్రంలో కలశం అక్షింతలను అయోధ్య రామమంధిర ప్రాణప్రతిష్ట అహ్వానకమిటి సభ్యులు, ప్రముఖులు, భక్తులు కాషాయం, పసుపు, గంధం రంగు ప్రత్యేక దుస్తులు ధరించి డిజే, సన్నాయి మేళతాళాలతో ప్రధానపురవీధుల్లో కోలాటం నృత్యాలు చేస్తు జైశ్రీరాం.. జైశ్రీరాం రామనామ స్మరణాలతో మారుమోగగా శోభయాత్ర నిర్వహించి అన్ని గ్రామపంచాయితీలకు పంపిణీ చేసిన విషయం విధితమే. మర్రిగూడెం పంచాయితీ, శేరిపురం పంచాయితీ, గోపాలపురం పంచాయితీ, పలుపంచాయితీలలో శ్రీరామచంద్రస్వామి భక్తులు, సర్పంచులు, ఎంపిటిసిలు మేళతాళాలు, డిజే సౌండ్‌సిస్టం రాముడి పాటలతో భక్తి ఇంటింటికి అక్షితలు పంచిపెట్టారు. మర్రిగూడెం పంచాయితీలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, శ్రీవేటవెంకటేశ్వర్లస్వామి ఆలయచైర్మన్ బానోత్ అమర్‌చంద్, మాళోత్‌రమేష్, భూక్య రాంసింగ్, శ్రీకాంత్, మధు,లు సర్పంచ్ భూక్య బుజ్జి భక్తులు రాములు నాయక్ గ్యామాతండా గ్రామంలో, గోపాలపురంలో ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, ధనియాకుల రామారావు, తదితర నాయకులు, ప్రముఖులు సంప్రదాయ దుస్తులు ధరించి కలశంఅక్షింతలు నెత్తిమీదబూని జైశ్రీరాం నామస్మరణాలతో భక్తిశ్రద్దలతో ఇంటింటికి తిరిగి అక్షింతలు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో రామచంద్రస్వామి భక్తులు, ప్రముఖులు, కిషోర్, భావ్‌సింగ్, దేవిలాల్, మంగిలాల్, కుమార్, వెంకట్రామ్, హన్మంతు, గ్రామపెద్దలు, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అర్హులైన పట్టభద్రులు ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

మరిపెడ,జనవరి12,ప్రభాతవార్త



అర్హులైన పట్టభద్రులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకొనుటకు ఓటు నమోదు చేసుకోవాలని మరిపెడ తహశీల్దారు సైదులు కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిగ్రీ పూర్తిచేసి మూడు సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ పరిధిలోని ఓటరుగా నమోదు అయి ఉండాలన్నారు. త్వరలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కొరకై డిగ్రీ పూర్తిచేసిన యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవాలని ధరఖాస్తుకు డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన మెమో, ఒక ఫోటో, ఆధార్‌కార్డు, ఓటర్ ఐడితో ఆన్‌లైన్‌లో గాని, ఆఫ్‌లైన్‌లో గాని ఫిబ్రవరి 6వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట డిప్యూటి తహశీల్దారు రాజు, ఆర్.ఐ శరత్, సినియర్ అసిస్టెంట్ నందా తదితరులు ఉన్నారు.

## అన్యాయంపై అక్షరాన్ని సానబట్టిన వ్యక్తి అలిశెట్టి



మహబూబాబాద్‌రూరల్,జనవరి12,ప్రభాతవార్త
తెలంగాణ సాహితివనంలో సమాజమార్పు కోసం అంతరాలు లేని సమాజం కోసం అక్షరాన్ని ఆయుధంగా ఎక్కుపెట్టిన మహనీయుడు అలిశెట్టి ప్రభాకర్ అని భగత్‌సింగ్ స్టడి సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి అన్నారు. శుక్రవారం అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నచిన్న పదాలతో పెద్దపెద్ద భావాలను రగిల్చిన విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. కేవలం 39సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ప్రభాకర్ నూరేండ్ల జీవితపు అనుభవాలను తన కవిత్వం ద్వారా అందించాడన్నారు. కవితల్ని ఆయుధాలుగా మలుచుకొని అన్యాయాల మీద, అక్రమాలమీద యుద్దం చేసిన ధీరుడన్నారు. తెలంగాణ సమాజ చైతన్యం కోసం జీవితాంతం కృషిచేసిన గొప్ప కవిని గత పాలకవర్గాలు గుర్తించకపోవడం, వారి కుటుంబానికి చేయూతనివ్వకపోవడం బాధాకరం అన్నారు. నేటి పాలకులైనా వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమురె ఉప్పలయ్య, సోమ గోవర్ధన్, తండ సదానందం, సోమ సైదులురెడ్డి, మాలోతు భావ్‌సింగ్, ధరావత్ వీరన్న, మల్లయ్య, శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వివేకానందుని మాటలు తరతరాలకు స్ఫూర్తి మంత్రాలు : ప్రిన్సిపాల్

నెల్లికుదురు,జనవరి 12, ప్రభాతవార్త

స్వామి వివేకానందుని మాటలు తరతరాలకు స్ఫూర్తి మంత్రాలు, సమాజానికి,యువతకు నూతనోత్తేజాన్ని నింపే ఆణిముత్యాలని ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకనంద జయంతి జనవరి 12ను పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళ్ళర్పించి, యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద,ఆయన భోదనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయని, ఆయన ప్రసంగాలు యువతలో చైతన్యం నింపుతాయని,అందుకే ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకుంటామన్నారు.నేటి



యువత స్వామి వివేకనందున్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిరాజు,ప్రకాష్ బాబు, మహేందర్, బాబు, వెంకటేశ్వర్లు, రాంమ్మూర్తి, యాకన్న, సతీష్,సుభాష్,స్పందనలతోపాటు అధ్యాపకేతర సిబ్బంది కెక్కెర్ల లక్ష్మన్, సైదా,భోనగిరి గౌరీశంకర్,మంగమ్మ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి :

జనవరి 12 వివేకనందుని జయంతిని పురష్కరించుకుని మండలంలోని చిన్ననాగారం గ్రామంలో యువకులు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. వడపెల్లి సందీప్, పోలోజు సుధాకర్,బింగి శరత్ బాబు,మునిగంటి రమేష్,బైరు శ్రీరాములు, శ్రీకాంత్, జగదీష్, బన్నీ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## జిపి వర్కర్స్ యూనియన్

నెల్లికుదురు,జనవరి 12, ప్రభాతవార్త



మునిగలవీడు గ్రామానికి చెందిన సీనియర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఈసంపెల్లి ముత్తయ్య అనారోగ్యంతో మృతిచెందిన క్రమంలో,కుటుంబాన్ని ఆదుకోవడానికి మండల జిపి యూనియన్ కార్మిక సిబ్బంది తరుపున ఆర్థిక సహాయాన్ని అందించినట్లు జిపి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మారబోయిన శ్రీనివాస్,బొల్లం ఎల్లయ్యలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు,జిపి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు పాష,వెంకన్న,రామ్‌కోటి,బానోతు వెంకన్న,ఎచ్ వెంకన్న,ఇసంపెల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లాకమిటీ ఎన్నిక

జనగామ టౌన్, జనవరి 12 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలోని లయన్స్‌క్లబ్ (ఆబాద్)లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు హాజరయ్యారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో నరసింహారావు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా టి.సిద్ధిమల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.వెంకటమల్లారెడ్డి, కోశాధికారిగా వి.రమేష్, ఉపాధ్యక్షులుగా గాదె క్యాథరిన్, గాదె ప్రకాష్, మహమ్మద్ లతీఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎ.ప్రభాకర్, సహాయ కార్యదర్శులుగా టి.సుకేశిని రాణి, ఎండి.ఆజం ఆలీ, పి.యాదగిరి రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా బెజగం భిక్షపతి, మల్లం ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పరుశరాములు, వెంకట్‌నారాయణ, మహేందర్‌రెడ్డి, హరిబాబు, విజయ్‌కుమార్, మహబూబ్‌రెడ్డి, జగదీశ్వరచారి, లక్ష్మీనారాయణ, సీతారాం, రామచంద్రం, రామస్వామి, రాజయ్య, జంగారెడ్డి, ఏకనాథం, విష్ణువర్ధన్‌రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, సత్తయ్య, కృష్ణమూర్తి, ఆంజనేయులు, జబ్బార్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సంక్రాంతి సంబురాలు

గార్ల, జనవరి12 ప్రభాతవార్త:

ఈనెల12 నుండి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ముందస్తు సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో కలిసి బాలికలకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలు వివిధ రంగులతో భోగి, సంక్రాంతి పండుగల సంప్రదాయాలను ఉట్టిపడే విధంగా ముగ్గులు వేసి రంగులు నింపి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈకంప్యూటర్ యుగంలో మన సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోతున్నారని, సంస్కృతి, సంప్రదాయాలు గుర్తుచేస్తు భోగి, సంక్రాంతి పండుగల విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. పండుగ విశిష్టతలను వివరిస్తు వేసిన ముగ్గులను ప్రథమ, ద్వితీయలను, ఎంపిక చేయడమే కాక పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహక బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయుట కోసం ఈముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# సంక్రాంతి ఘుమఘుమలు

## -పుట్టిన ఇళ్లకు చేరుకున్న ఆడపడుచులు

## -ఇళ్లలో చకినాలు, గారెలు, అరిసెలు, గరిజెల తయారీ

పరకాల- ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ అంటేనే సందడి. ఈ పండుగ రోజుల్లో లోగిళ్లు, బంధువులతో కళకళలాడుతాయి. ఈ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతి రోజు సూర్యుడు మకరరాశి అందు ప్రవేశిస్తాడు. మకర సంక్రమణం జరిగింది. కావున దీనికి మకర సంక్రాంతి అని పేరు వచ్చింది. ప్రతి యేటా జనవరి నెలలో సంక్రాంతి వస్తుంది. సంక్రాంతికి ముందు భోగి పండుగను ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. 15 రోజుల ముందు నుంచే గ్రామాల్లో పండుగ వాతావరణం మొదలవుతోంది. ముందస్తుగా ఇళ్లలో పిండి వంటల తయారీలో మహిళలు నిమగ్నమవుతారు. చకినాలు, గారెలు, అరిసెలు, గిరిజెలు, లడ్డులు తయారు చేస్తారు. సమయంలోనే పంట రైతుల చేతికి వస్తుంది. భోగి రోజు రేగి పండ్లను స్నానం చేసే నీటిలో వేసి స్నానాలు చేస్తారు. ఇంటి ముందు ఆవు పేడతో గొబ్బెమ్మలు తయారు చేసి అందులో పూలు, రేగి పండ్లు, ఉంచుతారు. రంగు, రంగులతో ముగ్గులు వేస్తారు. చిన్నాపిల్లలు, యువకులు, గాలిపటాలు ఉత్సాహంగా ఎగిరివేస్తారు.

**మహిళలు బిజీబిజీ ....**

14 భోగి, 15న సంక్రాంతి, 16న కనుమ పండుగను జరుపుకుంటారు. గత మూడు రోజుల ముందు నుంచే పిండి వంటల తయారీలతో మహిళలు బిజీబిజీ ఉన్నారు. సంక్రాంతికి ప్రత్యేకం చకినాలు తయారు చేస్తారు. ఖరీఫ్‌లో పండించిన పంట ఇంటికి వస్తుంది. బియ్యాన్ని నానబెట్టి దంచి చకినాలు తయారు చేసేవారు. కానీ ప్రస్తుత రోజుల్లో బియ్యాన్ని నానబెట్టి గిర్నిపట్టిస్తున్నారు. మహిళలు ఇంటి వద్ద సకినాలు చేసి సందిగా గడుపుతారు. జనవిలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నువ్వులు, ఓమతో చేసిన చకినాలు తింటే చలి నుంచి ఉపశమనంతో పాటు ఎలాంటి వ్యాధులు రావు.

**గిరిజెలు....**

నువ్వులు లేదా కుడుక కరిజెలు ముందుగా నువ్వులను పిండిని తయారు చేస్తారు. కుడుకలను సన్నంగా తరిమి గోధుమ పిండితో తయారు చేసిన పిండితో పూరిలా తయారు చేసిన పిండిని గిరిజెల అచ్చులో ఉంచుతారు. మధ్యలో నువ్వుల పొడి, కుడుక తురుమును ఉంచి అర్ధచంద్రాకారంగా తయారు చేసి నూనెలో కాల్చుతారు. దీంతో ఘుమఘుమలాడే గిరిజెలు తయారవుతాయి.

**గారెలు...**

బియ్యం పిండితో గారెలు తాయరు చేస్తారు. పిండిలో సరిపడా నువ్వులు, పల్లిలు, ఇతరాత్ర పువ్వులు, కరివేపాకు, కారం, ఉప్పు, వేసి కలిపి గుండ్రంగా ఒత్తి వేడి నూనెలో కాలిస్తే కరకరలాడే గారెలు తయారవుతాయి. శనిపిండికి కొంచెం బియ్యం పిండి కలిపి సరిపడా కారం, ఉప్పు వేసి కారపూస తయారు చేస్తారు.

# విఓఏలకు గౌరవ వేతనం పెంచడం హర్షనీయం

నెల్లికుదురు,జనవరి 12, ప్రభాతవార్త



ప్రభుత్వం విఓఏలకు గౌరవ వేతనం పెంచడం హర్షనీయమని వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ మహిళా మండల సమాఖ్య కేంద్రానికి విచ్చేసిన సంధర్భంగా ఆయనకు పుష్పగుచ్చాన్ని అందచేసి,శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ....విఓఏలకు గౌరవ వేతనం రూ.5వేలకు పెంచడానికి అధికారిగా శ్రీనివాస్ కృషి చేశారన్నారు.మండలంలోని మహిళా సంఘాలకు అధికంగా రుణాలు ఇచ్చి సంఘాలను బలోపేతం చేయడానికి సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి ప్రకాష్,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు జెల్ల యాకయ్య,ఉపేందర్,ఏపిఎం వరదయ్య,బీరు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని అక్షింతలు గడపగడపకు వితరణ

పెద్దవంగర,జనవరి12,ప్రభాతవార్త



మండలంలోని బొమ్మకల్ గ్రామంలో అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యలో పూజింపబడిన అక్షింతలను శుక్రవారం గడపగడపకు వితరణ చేశారు. ఈ నెల 22న జరిగే అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా ఆరోజున ప్రజలంతా పండుగ చేసుకునే విధంగా ప్రత్యేక పూజలు చేసుకొని అక్షింతలతో ఆశీర్వాదం పొందాలని రంగు రాములుగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వసులేటి వెంకటరామయ్య, రంగు శ్రీనివాస్, ఎంపిటిసి రవీందర్‌నాయక్, వార్డు సభ్యులు పొడిశెట్టి సమ్మయ్య, రామ్మూర్తి, సుధీర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మచ్చర్ల అడవుల్లో మల్లన్న జాతర సందడి

**ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు**

**నేడు శోభాయాత్రతో ప్రారంభం**

**15న కళ్యాణోత్సవం**





**గూడూరు, జనవరి3 12, ప్రభాతవార్త**

ుమండలంలోని మచ్చర్ల శివారులో ఉన్న దేవుని గుట్ట అటవీప్రాంతం నాలుగు రోజుల పాటు భక్తజన సందోహానికి, జాతర సందడికి వేదిక కానుంది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే జాతర అడవిలో సందడి చేయనుంది. యాభయ్యేళ్లక్రితం గ్రామానికి తూర్పున ఉన్న దేవుని గుట్టపై వెలిసిన మల్లిఖార్జునస్వామికి ప్రతి యేటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించడం ఇక్కడి ఆనవాయితిగా వస్తున్నది. ఈవేడుకలతో నాలుగు రోజుల పాటు ఈ ప్రాంతం జనారణ్యం కానుంది. గ్రామ యాదవుల సహకారంతో కొన్నేళ్లుగా క్రమంగా దేవుని గుట్టపై గుడి ఏర్పాటు, విగ్రహాల ఏర్పాటు వంటివి సమకూర్చుకున్నారు. జాతరలో భాగంగా గుట్టపై మల్లిఖార్జునస్వామి, మేడలమ్మ, కేతమ్మ దేవతల వారి కళ్యాణోత్సవం అనంతరం చివరి రోజు గుట్ట కింద ఉన్న ఎల్లమ్మ తల్లి వద్ద కూడా పూజలు నిర్వహించి వనభోజన వేడుక నిర్వహించడం కూడా ఆనవాయితి. ఆరోజు వివిధ గ్రామాల నుండి అక్కడికి తరలివచ్చే భక్తుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి ఎల్లమ్మతల్లి కళ్యాణవేడుక, ఇతర కార్యక్రమాలను తిలకించడంతో పాటు వనభోజన కార్యక్రమం చేపడతారు. జాతర సందర్భంగా గుట్టమీద, గుట్ట కింద దేవతలకు బోనాలు సమర్పించే ఘట్టం భక్తులకు కనువిందు చేస్తుంది. ఇది ఈ జాతర ప్రత్యేకతగా చెప్పవచ్చు. మొత్తానికి నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్న ఈ జాతరను ఈ సారి కూడా విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేసారు. జాతరకు సంబంధించిన కార్యాచరణను కూడా సిద్ధం చేసారు. ఈనెల 13 నుండి 16 వరకు ఈ జాతర కొనసాగనుంది. ఈ నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను జాతర నిర్వహణ కమిటీ ప్రకటించింది. కరపత్రాల రూపంలో ప్రచారం చేపట్టింది. ఈనెల 13న జాతర ప్రారంభ సూచకంగా ఆరోజు రాత్రి మచ్చర్ల నుండి యాదవసంఘం ఆధ్వర్యంలో అక్కడి యాదవ కుటుంబాలతో పాటు పరిసర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులు శోభాయాత్ర పేరుతో గ్రామం నుండి దేవునిగుట్టకు చేరుకొని కార్యక్రమాలకు శ్రీకారం చుడుతారు. ఆ తెల్లవారి 14న ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. ఈనెల 15న సోమవారం గుట్టపై ఉన్న గుడిలో కొలువుదీరిన మల్లిఖార్జునస్వామి, కేతమ్మ, మేడలమ్మల కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1.30 గంటలకు ఈ వేడుక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం దేవతలకు బోనాలు సమరి ్పంచే ఘట్టం భక్తులకు కనువిందు చేయనుంది. ఈ కార్యక్రమం తర్వాత భక్తులు దీక్ష విరమణ చేసి గుట్ట కిందికి దిగి ఎల్లమ్మతల్లి గుడికి చేరుకుంటారు. ఆ తెల్లవారి 16న మంగళవారం ఎల్లమ్మ గుడి వద్ద పట్నాలు వేసి ఒగ్గు కథలు చెప్పడం, మేకపోతును మత్త కొల్పడం, అనంతరం బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం వంటి కార్యక్రమాలను పూర్తి చేసి జాతరకు ముగింపు పలుకుతారు. జాతర ఆసాంతం పూజారులు చెప్పే ఒగ్గు కథలు, వేసే రంగురంగుల పట్నాలతో భక్తులకు వీనులవిందుతో పాటు కనువిందు కూడా చేస్తాయి. కాగా ప్రతియేటా తరలివచ్చినట్లుగానే భక్తులు ఈసారి కూడా జాతరకు పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# విద్యార్థులు కారు వారు.. అంగన్వాడీ టీచర్లు..!



**గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త**

ఇది ఎక్కడో ఏ విద్యాలయంలోనో విద్యార్థులు శ్రద్ధగా పాఠాలు వింటూ కూర్చున దృశ్యమను కుంటే మీరు తప్పులో కాలేసినట్టే...వారంతా మాతాశిశు సంరక్షణ సేవలను అమలు పరచే అంగన్వాడీ టీచర్లు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తాము అందిస్తున్న సేవలపై చేపట్టిన సమీక్షా సమావేశంలో వారంత ఇలా నేలపై కూర్చొని అధికారుల సూచనలను వింటున్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారలోప నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి అమలు చేసే బృహత్తర భాధ్యతను భుజాలపై మోస్తున్న అంగన్వాడీ టీచర్లు ఇలా నెలకోసారి ప్రాజెక్టు కార్యాలయంలో జరిగే సమీక్షా సమావేశాలకు లేదంటే అప్పుడప్పుడు నిర్వహించే ఏవైనా ప్రత్యేక సమావేశాలకు హాజరవుతుంటారు. ఇంతవరకు బాగానే ఉన్నా అరకొర సౌకర్యాల మధ్య నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యాలయ భవన సముదాయంలో సమావేశాల నిర్వహణకంటూ ప్రత్యేక గది సౌకర్యం లేక ప్రాంగణంలో ఉన్న చెట్ల నీడలనే ఆశ్రయిస్తున్నారు. అది కూడా కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా లేని పరిస్థితిలో నేలపై విద్యార్థుల్లాగా కూర్చుంటున్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం గూడూరు కేంద్రంగా ఐసిడిఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేసారు. ప్రస్తుతం మూడు ఏజెన్సీ మండలాలకు కేంద్రంగా ఉన్న ఈ ప్రాజెక్టు కార్యాలయ నిర్వహణకు ఇరవయ్యేళ్ల క్రితం నిర్మించిన మూడు గదుల కార్యాలయ భవనం తప్ప ఇన్నేళ్లలో ఎలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగలేదు. ఒకప్పటికీ ఇప్పటికీ అంగన్వాడీలు నిర్వర్తించే సేవల స్థాయి విస్తృతమవుతూ వస్తున్నప్పటికీ ప్రాజెక్టు కార్యాలయాన్ని అందుకు అనుగుణంగా అభివృద్ధి చేయలేకపోయారు. ప్రభుత్వం అప్పగించే ప్రతి అసైన్మెంట్‌ను విజయవంతంగా పూర్తి చేస్తూ గౌరవ ప్రదమైన హోదాలో కొనసాగుతున్న అంగన్వాడీ టీచర్లు తమ కార్యాలయంలోనే కింద కూర్చొని సమీక్షల్లో పాల్గొనాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పండుగకు వెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలి

**గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వేరే గ్రామాలకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ కోరారు. ఇళ్లకు తాళాలు వేసి వెళితే ఇదే అదనుగా దొంగలు తమ చేతి వాటం ప్రదర్శిస్తారని, అందుకని పండుగకు తమ గ్రామాలకు వెళ్లే వారు కొంచెం అప్రమత్తంగా వ్యవహరించాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్లాలని సూచించారు. ఇళ్లల్లో నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకుల్లో భద్రపరచుకోవాలని, లేదంటే ఎక్కువ రోజులు గ్రామాలకు వెళ్లే వారు నగలను, విలువైన వస్తువులను తమ వెంటే తీసుకువెళ్లాలని కోరారు. విలువైన వస్తువులను స్కూటర్, కారు డిక్కీలలో పెట్టవద్దని, తమ వాహనాలను రోడ్లపై పార్కు చేసి వెళ్లకుండా ఇళ్ల వద్దనే ఉంచి పోవాలన్నారు. బీరువాల తాళాలను కూడా ఇంట్లో ఉంచకుండా వెంట తీసుకువెళ్లా లన్నారు. గ్రామాలకు వెళ్లే వారు తమ ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచి వెళ్లాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దన్నారు. తాము ఊరికి వెళుతున్న విషయాన్ని పక్కింటి వారికి చెప్పి ఇంటి పరిసరాలను గమనించాలని కోరాలని సూచించారు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా చేయాలన్నారు. అదేవిధంగా ఇళ్లల్లో నుండి వెళ్లే ముందు గ్యాస్ లివర్‌ను ఆఫ్ చేసి వెళ్లాలన్నారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. చోరీల నియంత్రణకు ప్రజలు పోలీసులతో సహకరించాలన్నారు. ముందస్తు జాగ్రత్తలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.




## ఇజిఎస్ చెల్లింపుల్లో నూతన విధానాన్ని రద్దు చేయాలి


**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**



ఉపాధిహామీ పనులకు సంబంధించి ఆధార్ ఆధారిత వేతన చెల్లింపుల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకుడు కుర్ర మహేష్ డిమాండ్ చేసారు. కేసముద్రంలో శుక్రవారం నిర్వహించిన వ్యకాస మండలశాఖ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన విధానం వల్ల దేశంలోని 9 కోట్ల గ్రామీణ పేదల జాబు కార్డులను తొలిగించే పరిస్థితి ఉందన్నారు. ఇది గ్రామీణ పేదలను ఉపాధి పనులకు దూరం చేయడంలో భాగమేనని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఏ పౌర సంఘాలతో చర్చించి నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చిందని ప్రశ్నించారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇప్పుడు ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చి పేదల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇజిఎస్‌లో నూతన పాలసీని రద్దు చేయాలని దేశ రాజధానిలో కూడా అందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేక మోడీ ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో వ్యకాస నాయకులు నీరుటి జలంధర్, గొడిశాల వెంకన్న, సూరారెడ్డి, సరిత, జ్యోతి, ఉప్పలయ్య, యాకయ్య పాల్గొన్నారు.

## కేసముద్రంలో వివేకానంద జయంతి

**కేసముద్రం, జనవరి 12, ప్రభాతవార్త**



కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకానంద 162వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచకొండ కొమురయ్య, మండల అధ్యక్షుడు పొదిలి నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లుతో పాటు ఓలం శ్రీనివాస్, రామడుగు వెంకటాచారి, ఓలం గోవర్ధన్, బచ్చు లక్ష్మీనారాయణ, మల్యాల రాములు, ఉప్పునూతల రమేష్, కరుణాకర్, నరేష్, గణేష్ పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి

**కేసముద్రంరూరల్,జనవరి12,ప్రభాతవార్త**

తమ భూముల మధ్య నుండి చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి తమ అభిప్రాయాలు సేకరించకుండా అధికారులు భూమిని లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని మండలంలోని మహమూద్‌పట్నం తౌర్యతండా భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దారుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రావడం సంతోషకరమేనని తమకు నష్టపరిహారం ఎంత చెల్లిస్తారో ఏ అధికారి కూడా స్పష్టంగా రైతులకు భరోసా ఇవ్వడం లేదని వాపోతున్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మా భూములకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అచ్యుతరావు, యాకయ్య, మల్లయ్య, మంజుల, భద్రు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి :**

పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిబ్బందికి కేటాయించబోయే విధులను నిర్వర్తించుటకు అధికారులు అవగాహన పొందాలన్నారు. ఎన్నికలను నిర్వహించే పోలింగ్ సిబ్బంది, ఈవీఎంల నిర్వహణ అధనపు కలెక్టర్ డేవిడ్, ఈవీఎంల అవగాహన కార్యక్రమాలను డిఆర్‌డిఓ సన్యాసయ్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేపట్టబోయే శిక్షణ కార్యక్రమాల నిర్వహణను ఉద్యానవనశాఖ అధికారి సూర్య నారాయణకు



కేటాయించాలని కలెక్టర్ సూచించారు. అలేగా ఎన్నికల వ్యయ ఖర్చులను జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షిద్ నిర్వ హించాల న్నారు. గతంలో నిర్వహించిన విధంగానే అధికారులు పార్లమెంట్ శాసనభ ఎన్నికలను కూడా నిర్వహించా లన్నారు. పోస్టల్ బ్యాలెట్, పిడబ్ల్యూడి హోమ్ ఓటింగ్ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టాలన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ పురస్కరించుకొని 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ మృతి చెందిన ఓటర్లను కూడా తొల గించేందుకు ఆధారాలను సేకరించి చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యానవ నశాఖ అధికారి సూర్య నారాయణ, ఎన్నికల శిక్షణ తరగతుల మాస్టర్ ట్రైనీలు ప్రవీణ్, రాములు, ఎన్నికల విభాగం తహశీల్దారు పవన్, రమణి, సిబ్బంది రంజిత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

ప్రణాళికా ప్రకారం గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లెవల్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఆన్ జీపీడీపీ/బీపీడీపీ/డీపీడీపీ-2024-25 సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ప్రణాళికా ప్రకారం గ్రామస్థాయిలో అధికారులు అభివృద్ధి పనులు నిర్వహించాలని, ఇంటింటికి



మంచినీరు 75శాతం, 50శాతం కంటే తక్కువ వారీగా పూర్తిస్థాయిలో వాటర్ సప్లయ్ నివేదికను గ్రామాల వారిగా ఈనెల 17న ఎంపీడీవోలు సమర్పించాలని ఆదేశించారు. ఈజీఎస్‌లో వర్కర్లకి వందరోజులు పనికల్పించా లన్నారు. ప్రతీ గ్రామంలో ఒకరోజుకు 50 మందిని పనిలోకి తీసుకోవాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలన్నింటిని వీక్లి రిపోర్టు ఇవ్వాలని తెలిపారు. పనులన్నింటిని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 17న మొదటి గ్రామసభ, 20న రెండో గ్రామసభ నిర్వ హించా లన్నారు. జనవరి 31వరకు టాక్స్ వంద శాతం చెల్లింపులు జరగాల న్నారు. తడి చెత్త పొడిచెత్త వేర్వేరుగా వంద శాతం సేకరించా లన్నారు. అనం తరం జిల్లా అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం వంద శాతం పూర్తికావాలని, సక్రమంగా సర్వే నిర్వ హించా లని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామపంచాయతీ లెవల్‌లో అన్ని



విభాగాల్లో 70శాతం పనులలో పురోగతి సాధించా లన్నారు. ఈనెల 25లోగా పంచాయతీలు వారి ప్లాన్‌లను అప్‌లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం 7రోజుల్లో పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో రంగా చారి, సీపీఓ ఇస్మాయిల్, డీఆర్‌డీవో మొగులప్ప, జిల్లా, మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, ఏపీ వోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొల్పుదాం

**మొదటి పేజీ తరువాయి :**

పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అలాగే భవిష్యత్ తరాలకు నివాసయోగ్యమైన పరిసరాలను అందించడం మన అందరి బాధ్యత అని అటవీ పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ముఖ్యంగా పర్యావరణం పరిరక్షించు కోవడానికి పచ్చదనం పెంపునకు ఎంతగా ప్రాధ్యానతను ఇస్తున్నామో, అంతకు ఎక్కువ శాతం నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడా వీలైనంత వరకు తగ్గించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, అవగాహన లేకుండా విపరీతంగా వాడుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను మన పరిసరాలు, గాలి, నీరు కలుషితం అవు



తున్నాయని దీంతో మానవాళి మనుగడకు పెను ప్రమాదం పొంచి ఉన్నదని మంత్రి అన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడు ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన పెంచుకుని దాని తగ్గింపును విధిగా చేపట్టాలని పిలుపునిచ్చారు. సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంతో పాటు నివాసంలోనూ వీలైనంతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించేందుకు ప్లాస్టిక్ బాటిల్స్ బదులుగా గాజు గ్లాసు బాటిల్ లేదంటే రాగి, స్టీల్ వస్తువులను వాడకం చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ఒక వీడియో సందేశాన్ని శుక్రవారం విడుదల చేశారు.

**ప్రజలకు మంత్రి సంక్రాంతి శుభాకాంక్షలు**

రాష్ట్ర ప్రజలకు మంత్రి కొండా సురేఖ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సంతోషాలతో పండుగ జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## రహదారి భద్రతా చర్యల్లో ట్రాఫిక్ పోలీసులు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

ప్రజలకు ట్రాఫిక్ చలాన్లు విధించడమే కాదు ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రజలకు ఎప్పటికపుడు అవగాహన కల్పిస్తూనే ట్రాఫిక్ నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ ట్రాఫిక్ ఇన్స పెక్టర్ పిట్టల వెంకన్న తెలిపారు. అలాగే వాహన ప్రమాదాలు జరగకుండా రహదారులపై భద్రతా చర్యలు పర్యవేక్షిస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మం మెయిన్ రోడ్డు వద్ద గల వాల్‌మార్టు, ఫోర్టు రోడ్డు, వరంగల్ వద్ద రహదారి పక్కన సూచికలు కనిపించకుండా కప్పి ఉన్న చెట్ల పొదలతో పాటు కొమ్మలను శుక్రవారం తొలగించారు.



## ఆర్టీసీ బస్ జప్తునకు కోర్టు ఆదేశాలు జారీ

**ప్రభాతవార్త, వరంగల్ :**

కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అమలు పరుచక పోవడంతో తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి ఆర్టీసీ బస్సును జప్తు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వివరాలు.. జిల్లా పోలీస్‌శాఖలో పనిచేసే హనుమకొండకు చెందిన దేవులపల్లి కరుణాకర్ 2019 మే 10వ తేదీన విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో పోలీస్‌హెడ్ క్వార్టర్ ఎదుట టీఎస్ ఆర్టీసీ లోకల్ బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఈ క్రమంలో మృతుడి భార్య అరుణజ్యోతి, ఇద్దరు కుమారులతో పాటు అతడి తల్లిదండ్రులు నష్టపరిహారం కోసం రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థపై హనుమకొండ మొదటి అదనపు కోర్టులో 2019లో కేసు వేశారు. కేసు విచారణ అనంతరం రూ.61,68,176లను ఆరు శాతం వడ్డీతో నష్టపరిహారంగా మృతుడి కుటుంబ సభ్యులను చెల్లించాలని 2002 నవంబర్ 30 కోర్టు తీర్పు నిచ్చింది. కానీ కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ అమలు పరచకపోవడంతో బాధితులు హనుమకొండ మొదటి అదనపు జిల్లా కోర్టులో ఆర్టీసీ సంస్థకు చెందిన టీఎస్03జెడ్0378 బస్‌ను జప్తు చేసి విక్రయించడం ద్వారా తమకు వడ్డీతో కలిపి రూ.75.90లక్షల నష్టపరిహారం చెల్లించాలని పిటీషన్ వేశారు. దీంతో ఎగ్జిక్యూషన్ పిటిషన్ విచారించిన న్యాయమూర్తి బి.అపర్ణాదేవి పిటిషన్‌లో పేర్కొన్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సును జప్తు చేయాలని గురువారం ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి అంబరీష

*మహబూబాబాద్,జనవరి12,ప్రభాతవార్త*



జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆర్‌బిఎస్‌కె టీం ద్వారా స్కూల్ పిల్లల్లో ఉన్న వివిధ ఆరోగ్య సమస్యలను గుర్తించి వారిని డిఈఐసి సెంటర్‌కి పంపించడం జరుగుతుందన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో పనిచేస్తున్న వైద్యాధికారులు, స్కూల్ పిల్లలను స్క్రీనింగ్ చేసి వారి పుట్టుకతో వచ్చిన రుగ్మతలను గుర్తించి వారికి ఏ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నచో చొరవ తీసుకొని జిల్లాలోని డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌కు పంపించాలని కోరారు. అదేవిధంగా ఆరోగ్య సేవలు ఎలా జరుగుతున్నాయో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమైజేషన్ డాక్టర్ విజయకుమార్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఆర్‌బిఎస్‌కే వైద్యాధికారులు, డైట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :**



30ఏకరాలలో చేపట్టిన మెడికల్ కళాశాల పనులు వేగవంతంగా ఉండాలన్నారు. మెడికల్ కళాశాలతో పాటుగా బాలుర, బాలికల వసతిగృహాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చేపట్టబోయే వాకింగ్ ట్రాక్, గార్డెన్ వంటి నిర్మాణ పనులను ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణతో కలసి పరిశీలించారు. జిల్లా అటవీశాఖ అధికారి సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. పనులలో జాప్యం తగదని వెగవంతంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట రోడ్లుభవనాల శాఖ అధికారి తానేశ్వర్, ఐడిఓసి డిఈ రాజేందర్, మెడికల్ కళాశాల డిఈ శ్యాంసింగ్, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.